WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 3, 2025 | సంపుటి - 21 | సంచిక 107 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



నేడు ఈడీ ముందుకు హాజరు కానున్న అరవింద్ కుమార్

ఫార్ములా ఈ రేసింగ్ కేసులో

2



# దీప్తికి అర్జున అవార్డు

## ఓరుగల్లు బిడ్డకు అరుదైన గౌరవం

- కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజల హర్షం
- పారా అథ్లెట్‌కు మంత్రి సురేఖ అభినందనలు
- భవిష్యత్‌లో కీర్తి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష

**వరంగల్ బ్యూరో, (నినాదం):** పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన ఓరుగల్లు బిడ్డ, పారా అథ్లెట్ జీవాంజి దీప్తికి మరో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ అర్జున అవార్డు ఆమెను వరించింది. ఈనెల 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా దీప్తి అర్జున అవార్డును అందుకోనున్నారు. ఇవాళ కేంద్రం ప్రకటించిన జాతీయ క్రీడా అవార్డుల్లో జీవాంజి దీప్తికి చోటుదక్కింది.

2లో..

తెలంగాణలో క్రీడాకారులకు

# ప్రోత్సాహం

## దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్ (నినాదం):** తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

నలుగురికి

# ఖేల్‌రత్న పురస్కారాలు

క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం



- గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక
- 32మందికి అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య అవార్డులు
- అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు



**న్యూఢిల్లీ,జనవరి2(నినాదం):** క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది.

2లో..



# షరతుల్లేవ్..

2లో..

సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయ పడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది.



- సాగుచేసే రైతులందరికీ రైతుభరోసా
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- ఈ నెల 5 నుంచి 7 వరకు దరఖాస్తు స్వీకరణ
- 14నుంచే పథకం అమలు
- కేబినేట్ సబ్ కమిటీలో కీలక నిర్ణయం
- రేపు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఫైనల్

**హైదరాబాద్,జనవరి2(నినాదం):** రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది.

బిసిల పేరుతో కవిత

# రాజకీయ డ్రామా

- బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బిసిని నియమిస్తారా..?
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్, నినాదం:** కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు.

2

# రైతు భరోసాపై షరతులా?

- సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**హైదరాబాద్, నినాదం:** రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

పుస్తక పఠనంతో

# నిలబడే ధైర్యం వచ్చింది

- ప్రతి ఒక్కరూ బుక్ రీడింగ్ అలవాటు చేసుకోవాలి
- విజయవాడలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన పవన్
- పివిపై రాసిన పుస్తకావిష్కరణ చేసిన డిప్యూటి సిఎం



**విజయవాడ, నినాదం:** తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 35వ పుస్తక మహోత్సవాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు సాహితీ వేత్తగా, రచయితగా మహోన్నతులు అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. ▸▸తరువాయి2లో

అసదుద్దీన్ పిటిషన్ విచారణకు

# సుప్రీం ఒకే



**న్యూఢిల్లీ, నినాదం:** 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు ఇవాళ అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మత పరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే ▸▸ 2లో



- విద్యార్థుల ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన

# వీడియో వివాదం

- సుమోటాగా కేసు నమోదు.. నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు ఆదేశం
- వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్

## సిఎంఆర్ కాలేజీ హాస్టల్‌లో రహస్య చిత్రీకరణ

**హైదరాబాద్,జనవరి2(నినాదం):** మేడ్చల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. ▸▸తరువాయి2లో

జడ్జిల నియామకాలను

# వెంటనే చేపట్టండి

## బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్



**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. ▸▸తరువాయి2లో

బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

# పరీక్షల్లో అవకతవకలు

## ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష



**పట్నా, నినాదం:** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి ▸▸తరువాయి2లో

# దీప్తికి అర్జున అవార్డు

**మొదటిపేజీ తరువాయి**




నలుగురికి ఖేల్‌రత్న, 32 మందికి అర్జున అవార్డులు, ఐదుగురికి ద్రోణాచార్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. అర్జున అవార్డుకు ఎంపికవడంపై జీవాంజి దీప్తితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, ఓరుగల్లు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జీవాంజి దీప్తికి రాజకీయ నేతలు, క్రీడా ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెలువెత్తు తున్నాయి. పారా ఒలింపిక్స్‌లో భాగంగా మహిళల 400 మీటర్ల T20లో ఫైనల్‌లో 55.82 సెకన్లలో లక్ష్యాన్ని ఛేదించి మూడో స్థానంలో నిలిచి ప్రపంచ రికార్డుతో కాంస్య పతకాన్ని సాధించారు. తెలంగాణకు తొలిసారిగా ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించి పెట్టారు. దీప్తి స్వస్థలం వరంగల్ జిల్లా కల్లెడ గ్రామం.

## దీప్తి ఎందరికో స్ఫూర్తి..

పారాలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించడంపై మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, కుంగిపోకుండా, విధిని ఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవాంజి ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని మంత్రి సురేఖ అన్నారు. దీప్తి జీవాంజికి తమ సహకారం ఎల్లవేళలా వుంటుందని మంత్రి తెలిపారు. దీప్తి మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్–2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అథ్లెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

# బిసిల పేరుతో కవిత రాజకీయ డ్రామా

బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని ఫైర్ అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.



# రైతు భరోసాపై షరతులా..?

రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిరదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి%ా% ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం




**మొదటిపేజీ తరువాయి**

చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్య్ర వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ) స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్) మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్) రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అథ్లెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.



# రైతుభరోసాకు షరతుల్లేవ్..

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 2(నినాదం):**



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.



# పుస్తక పఠనంతో నిలబడే ధైర్యం వచ్చింది

పీవీ గురించి మాట్లాడే అంత జ్ఞానం తనకు లేదని చెప్పారు. తనకు అంత జ్ఞానం వచ్చాక మాట్లాడతానని అన్నారు. పీవీ తన గ్రంథాలయం తీసుకుని ఏపీకి వద్దామనుకున్న సమయంలో ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. ఢల్లీలో పీవీకి సరిగ్గా ఖనన కార్యక్రమం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీవీకి నివాళి అర్పించడానికి ఢల్లీలో సమాధి లేదన్నారు. లక్షల మంది ముందుకు వచ్చి ఢల్లీలో స్మృతి వనం ఏర్పాటు చేసేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వనవాసి, అక్షర సత్యామృతం, ఏది పాపం, నానీపాల్కే వూ ది పీపుల్ ఇలా ఎన్నో పుస్తకాలు తాను చదివిన వాటిలో ఉన్నాయని తెలిపారు. .ఇక నుంచి తన ట్విట్టర్‌లో అప్పుడప్పుడు పుస్తకాలపై పోస్ట్ పెడతానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఓజి ఓజి అంటూ అభిమానుల నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఓజి అనే కన్నా శ్రీశ్రీ అంటే బాగుంటుందని పవన్ కల్యాణ్ చమత్కరించారు.శ్రీశ్రీ మహా ప్రస్థానం, విశ్వానాథ సత్యనారాయణ , ఇతర కవులు ఎన్నో వేదనలతో రచనలు చేశారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రజ్యోతి ఢల్లీ ప్రతినిధి కృష్ణారావు రాసిన పీవీ నరసింహారావు జీవిత చరిత్ర పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. మైండ్‌కు శిక్షణ ఇస్తాయని.. అందుకే స్టేడియంలో శారీరక ధారుఢ్య తరహాలో.. మెదడు ధారుఢ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పానని అన్నారు.తనకు నిలబడే ధైర్యాన్ని పుస్తకాలు ఇచ్చాయని ఉద్ఘాటించారు. మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు ఒక ధిక్కార స్వరమని ఆంధ్రజ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ.కృష్ణారావు తెలిపారు. తెలుగునాట కొద్ది మందికే అలా ఉంటుందని అన్నారు. స్వాతంత్య సమరయోధుడుగా ఉన్న సీఎం, పీఎం ఎంతోకాలం తర్వాత పీవీకి దక్కిందని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, 'ఈనాడు' సంపాదకులు ఎం.నాగేశ్వరరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జనవరి 2 నుంచి 12వ తేదీ వరకు రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తక మహోత్సవం కొనసాగుతుందని వీబీఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్‌నాయుడు తెలిపారు. ఈ ఏడాది 270 స్టాళ్లు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

# అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటీషన్‌ను జోడిరచాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటీషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

**బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

# పరీక్షల్లో అవకతవకలు

కదలిక రాలేదంటూ గాంధీ మైదానంలో ఆయన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షల్లో అవకతవకలకు కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనకారుల బృందం సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమృత్‌లాల్ మీనాను కలిసిన తర్వాత కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. 48 గంటల్లోగా బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే దీక్షకు దిగుతానని అన్నారు. ఆ సమయం ముగిసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు.

**జడ్జిల నియామకాలను**

# వెంటనే చేపట్టండి

తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండిరగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు.

# వీడియో వివాదం



**మొదటిపేజీ తరువాయి**

కళాశాలల చైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించి

కోదాడ, జనవరి 2 (నినాదం న్యూస్):

*ఊపదంప్పుడు ఉపన్యాసాలు ఆమెకు నచ్చవు... చెయ్యని పనిని చేశాను అని చెప్పడం ఆమె హిస్టరీ లోనే ఉండదు. న్యాయంగా ఉండే ఏ పనైనా ఆమె క్షణాల్లో చేస్తుంది. అన్యాయమైతే మాత్రం దరి చేరనయ్యదు. నిత్యం ఆమె పరితపించేది కోదాడ ను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండాలనదే... కక్షపూరిత రాజకీయాలు ఆమెకు తెలియవు... శత్రువునైనా క్షమించి వదిలేసే గుణం ఆమె నైజం... అవినీతి మరక అంటని నేత, తనదైన మార్క్ రాజకీయం చూపిస్తూ గడిచిన ఏడాదిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో కోదాడను ముందుకు తీసుకు వెళుతూ ప్రజల చేత ఇది పాలన అంటే అనిపించుకుంటున్న ఆ మహిళా నేత మరవరోకాదు కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి...*



- కోదాడ నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు
- గడిచిన ఏడాదిలోనే 1,007.91 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు
- ఐదేళ్ల కాలంలో అగ్రగామిగా కోదాడను నిలపడమే ఆ మహిళా నేత లక్ష్యం
- అక్రమ దందాలను అవినీతిని దరి చేరనీయని నేత
- కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి... కోదాడ అభివృద్ధియే ఆమె లక్ష్యం

**పట్టణంతో పాటు ఆరు మండలాలలో అభివృద్ధి పనులు...**

**కోదాడ పట్టణంలో...** కోదాడ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.29 కోట్లు కోట్లు కేటాయించగా, ఈ పనులకు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పలువురు మంత్రులు శంకుస్థాపన చేశారు. రూ.8 కోట్ల నిధులతో పెద్ద చెరువును ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేసేందుకు శంకుస్థాపనలు జరి కోదాడ పట్టణానికి కొమరబండ వై జంక్షన్, దుర్గాపురం స్టేజీ వద్ద రెండు ముఖ ద్వారాలు, ఖమ్మం చౌరస్తా సుందరీకరణ, ఆర్అం డ్ బీ భవనం నిర్మాణం, అతిథి గృహాలు, సూర్యా పేట రోడ్డు నాలుగు వరుసలుగా విస్తరణ, ఇలా కోదాడ పట్టణంలో పలు పనులకు శంకుస్థాపనలు....

**కోదాడ రూరల్‌లో...** మండలంలోని రెడ్లకుంట వద్దరూ.47.54 కోట్లతో లిఫ్టు పనులకు శంకుస్థాపనలు ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగాయి. పాలేరు వాగులో చెక్ డ్యాం నిర్మించి అక్కడి నుంచి ఈ లిఫ్టు ద్వారా చిమిర్యాల, నల్లబండగూడెం, కాపుగల్లు, రెడ్లకుంట.తదితర గ్రామాల్లో పంట పొలాలకు నీరు ఇవ్వాలనే గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణం, మంచి నీటి సరఫరా, వ్యవసాయానికి సరిపడా నీరు, మంచి విద్య, వైద్యం అందినప్పుడే ఆ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపో తుంది. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా లక్ష్యంతో ఈ లిఫ్టును ఏర్పాటు చేశారు. అలాగే గ్రామీణ రహ దారుల నిర్మాణలకు కూడా మోక్షం కలిగింది.

**అనంతగిరిలో.....:** నూతన మండలం కావడంతో నూతనంగా ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీసు స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాప నలు చేశారు. ఒక్కో కార్యాల యానికి రూ.2 కోట్లు కేటాయిం చారు. ఈ మండలంలోని శాంతిన గర్ గ్రామంలో ఉత్తమపద్మావతి లిఫ్టు ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ పనులకు రూ. 5. 30 కోట్లు కేటాయించి శంకుస్థాపనలు చేశారు.

**చిలుకూరులో...** నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటేడ్ 'స్కూల్ను మండల కేంద్రంలోని సీతారా మపురంలో ఏర్పాటు చేస్తున్నారు. 22 ఏక రాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించను న్నారు. మండల కేంద్రం నుంచి బేతవోలు, బిక్యాతండా, జానకీనగర్, దూదియాతండా, నారాయణపురం గ్రామాలకు వెళ్లే రహదారులకు శంకుస్థాపనలు.చేశారు.పలు రహదారులు, అంగన్వాడీ, పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

**మోతెలో...** కొత్త గూడెం ఎత్తి పోతల పథకం పునరుద్ధ రణ పనులకు రూ.20 లక్షలతో మరమ్మతులు చేపట్టారు. మండల కేంద్రం నుంచి జాతీయ రహదారి వరకు రహదారి నిర్మాణం, పలు గ్రామాల్లో నూతన అంగన్వాడీ కేంద్రాలకు శంకుస్థాపనలు...

**నడిగూడెం...** మండల కేంద్రం నుంచి రామచంద్రాపురం వరకు రెండు వరుసల రహదారికి రూ.20 కోట్లు, శాంతినగర్ వరకు రూ.12 కోట్లు, 6 అంగన్వాడీ కేంద్రాలకు రూ.30 లక్షలు, 3 గ్రామ పంచాయతీ భవనాలకు రూ.30 లక్షలు పనులకు శంకుస్థాపనలు చేశారు.

**మునగాలలో...** మండలంలోని ఆకుపాముల వద్ద జిల్లా స్థాయిలో స్కిల్ సెంటర్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. పలు గ్రామాలరోడ్లకు, అంగన్ వాడీ, గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాప నలు చేశారు. లిఫుల ఆధునికీకరణకు నిధులు కేటాయించారు.

**అంచనాలకు అందని రాజకీయం...** ఉత్తమ్ పద్మావతి ది అభివృద్ధితో పాటు అంచనాలకు అందని రాజకీయమని విమర్శకుల సైతం ప్రశంసిస్తున్నారు. ఏడాదికితం సరిగ్గా డిసెంబర్ నెలలో పార్టీ పగ్గాలు చేపట్టిన పుడు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో కి పలువురు నాయకులు కార్యకర్తలు చేరారు. ఆ సమయంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారి చేరి కను వ్యతిరేకించారు. పార్టీ కోసం కష్టపడ్డా మని ఇప్పుడు వారు చేరి మమ్మల్ని ఎక్కడ ఎదగనీయకుండా చేస్తారేమోనని ఒకింత ఆందోళన భయాన్ని వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అనేక సమావేశాలలో నాయకులతో కార్యకర్తలతో స్పష్టంగా చెప్పింది ఎవరు ఆందోళన చెందొద్దు కష్టపడ్డ కార్యకర్తకు ఎప్పటికీ నష్టం జరగదు అని, నాది గ్యారెంటీ అని అది ఇప్పుడు నిజమైంది... ఎవరు ఊహిం చని విధంగా కష్టపడ్డ కార్యకర్తను ఉన్నత పదవితో అందలంమెక్కించింది. కోదాడ చరిత్రలోనే మొదటిసారిగా ఒక ఎస్సీ సామా జిక వర్గానికి చెందిన నడిగూడెం మండల కేంద్రానికి చెందిన ఏపూరి సుధీర్ సతీమణి ఏపూరి తిరుపమ్మకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. నిజంగా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు అరుదైన గౌరవం దక్కిం దంటూ విమర్శకులు సైతం ప్రశంసి స్తున్నారు. మీరు పార్టీ కోసం కష్టపడండి పదవుల సంగతే నేను చూసుకుంటానంటూ మరోసారి కార్యకర్తలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సందేశం ఇచ్చింది. దీంతో రాబోతున్న స్థానిక సంస్థలకు మున్సిపాలిటీ ఎన్నికలకు కేడర్ సంసిద్ధమై పార్టీ గెలుపు తీరాలకు చేర్చేందుకు సిద్ధమయ్యారు.

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



**కుత్బుల్లాపూర్, జనవరి 2 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్‌ను మర్యా దపూర్వకంగా కలిసి ఆంగ్ల నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడు తూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించలన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 2(నినాదం):** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుస్త కాలు, పెన్నులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా పలు అంశాలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు.

# దేవుడు లేని గుడిగా మారిన కెజిబివిలు

- ముప్పై రోజులుగా కొనసాగుతున్న సమ్మె • పాఠాలు చెప్పేవారు లేక నష్టపోతున్న విద్యార్థులు
- బోర్డు పరీక్షలు సమీపిస్తున్నాయంటు ఆందోళన చెందుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు



**కొడంగల్, నినాదం:** పాఠాలు చెప్పే పంతుళ్ళు బడివదిలి బజారు (సమ్మె) లో కూర్చుంటే పాఠశాల ఎలా కొనసాగుతాయో!విద్యార్థులకు పాఠాలు ,క్రమశిక్షణ నేర్పే పంతుళ్ళు లేకపోతే విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో ...ఊహించుకుంటేనే అదోలా అనిపిస్తుంది. మరి ఇలాంటి పరిస్థితి రాష్ట్రమంతట ఇలాగే కొనసాగితే విద్యార్థులు ఏమైపోవాలి.ఇది రాష్ట్రమంతటా కెజిబివి పాఠశాలలు, కళాశాల ల పరిస్థితి. కెజిబివి సిబ్బంది తోపాటు సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా కేంద్రాల్లో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. వారి సమ్మె నేటికీ నెలరోజులకు చేరుకుంది. కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చేవరకు సమ్మె కొనసాగిస్తా మంటు మొండి పట్టుతో సమ్మె సాగిస్తున్నారు.

పరీక్షలు సమీపిస్తున్నాయి.. కెజిబివి పాఠశాలల్లో ఏఒక్క టీచర్ కూడా రెగ్యులర్ పోస్టులో లేకుండా అంతా కాంట్రాక్టు బేసిక్ పద్దతిలో చాలా ఏళ్ళుగా పాఠశాల నిర్వహన కొనసాగుతుంది. గతప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తారేమోనని ఆశపడినప్పటికీ భంగపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోనే ఎస్ఎస్ఏ సిబ్బందిని రైగ్యులరైజ్ చేస్తామని మాట ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన వారిచ్చిన వాగ్ధానాన్ని నేరవేర్చాలని సిబ్బంది సమ్మె బాట పట్టారు.సిబ్బంది సమ్మెకు వెళ్ళడంతో పాఠశాలలో బోధన కరువైంది. సిబ్బంది వంతుల వారిగా రోజుకు ఇద్దరు చొప్పున పాఠశాల లో ఉంటూ విద్యార్థుల మంచిచెడులు చూసుకుంటూ మిగతావారు సమ్మెకు వెళు న్నారు. ఇది వరకు జరిగిన సిలబస్ చదువుకుంటూ విద్యార్థులు గడుపుతున్నారు. జరగాల్సిన సిలబస్ అలాగే మిగిలి ఉంది.ఇలా కొనసాగుతుండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. మరికొద్ది రోజుల్లో ఎస్సెస్సి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలు సమీపిస్తున్నాయి. ప్రతియేటా డిసెంబర్ మాసం చివరి వరకు పదవతరగతి, మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల సిలబస్ పూర్తయ్యి, రివిజన్ చేయించేవారు. ఫిబ్రవరిలో ఇంటర్మీడియట్ సైన్స్ విద్యార్థుల కు ప్రాక్టికల్ పరీక్షలు సాగేవి. సమ్మె ఇలాగే కొనసాగితే మిగిలిన సిలబస్ పూర్తయ్యేదెట్లాననీ, సిలబస్ పూర్తి కాకపోతే పరీక్షల్లో ఆశించిన రిజల్ట్స్ పొందలేకపోతమనీ ఒకవైపు విద్యార్థులు, మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# అవినీతి రహిత ప్రజాపాలన ప్రజలకు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం



- ప్రజలకు స్వేచ్ఛాయుత సుపరిపాలన అందించాలి
- సమన్వయంతో 2025 సంవత్సరంలో ప్రజలకు మరింతగా మెరుగైన సేవ చేద్దాం
- అభివృద్ధి పనుల పై ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం

**మహబూబ్ నగర్, జనవరి 02(నినాదం న్యూస్):** అవినీతి రహిత ప్రజాపాలన ప్రజలకు అందిం చడమే మా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు సైతం ప్రజలకు సేవ చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం లోకి స్వేచ్ఛగా, సంతోషంగా అడుగు పెట్టబోతున్నా మన్నారు. మాది అధికారుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. సంవత్సర క్రితం డిసెంబర్ 7 న ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన చెప్పారు. మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇప్పుడిప్పుడే అధికారులకు అర్థం అవుతుందన్నారు. మేము పాలకు లం కాదు సేవకులం అని ఆయన పునరుద్ఘాటించారు. అక్కడక్కడా కొందరిలో ఆలసత్వం ఉందని, తమ దృష్టికి వచ్చిన చిన్న చిన్న పనులను సైతం పెండింగ్ లో పెట్టవద్దని తమ దృష్టికి వచ్చే సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆయన ఆదేశించారు. గతంలో తెలిసో తెలియక చేసిన తప్పిదాలను, అలసత్వాన్ని వదిలి, ప్రజా ప్రభుత్వం ప్రజలకోసం పడుతున్న ఆరాటాన్ని అధికారులు అర్థం చేసుకొని సమన్వ యంతో కలిసి పనిచేసి మహబూబ్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా, మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజయేంద్ర బోయి, జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DIST. AT: L.B. NAGAR**
**O.S. NO. 765 OF 2024**

**BETWEEN:**
Smt. Billakanti Kavitha and others ...Plaintiffs
**And**
1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy Dist.
2. All Concerned ...Defendants

**NOTICE**
**TO All Concerned (D.2)**

Please take notice that the above named Plaintiffs filed Suit for Declaration, Declaring the plaintiffs are the legal heirs and Successors of as legal heirs of Late. Billakanti Shankaraiah, who died on 19-07-2024 regarding property i.e. Schedule of Property Schedule A and B properties (i) Schedule A-Property - Plot No.83 part in Sy.No. 44, admeasuring 62 Sq. yards, situated at Balaji Nagar, Mansoorabad village, Saroornagar Mandal, Ranga Reddy Dist., from allotted by the Government of Telangana has issued G.O.Ms.NO. 118, Revenue (Assn.1) Department dated 28.10.2022., NORTH:: 25" wide Road, SOUTH:: Plot No.84, EAST:: Part of Plot No. 83, WEST :: Plot No.82 (ii) Schedule B-Property -open land bearing North Side of Plot No.80 West Part, admeasuring 100 sq. yards or its equivalent to 83.6 sq. Meters, in Sy.No. 583 Part, situated at Amberpet Kalan Village, Hayathnagar Revenue Mandal, Presently Abdullapurmet Mandal and Pedd-Amberpet Municipality, Ranga Reddy Dist., NORTH :: Plot No.82 and 89, SOUTH :: South side of Plot No.80 West Part, EAST :: Plot No. 80 East Part, WEST :: 30 feet wide The above case is posted on 03-02-2025 at 10:30 A.M., for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

**BY ORDER OF THE HON'BLE COURT**
B. BHASKAR, L.KRISHNA,
Advocates,
# H.No. 3-9-613, Plot No. 77 E/P, Road No.2,
Padmavathi nagar colony, Mansoorabad,
Hyderabad.



MOTILAL OSWAL HOME LOANS

**మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025, ఇ-మెయిల్ :hfquery@motilaloaswal.com
CIN Number : U65923MH2013PLC248741

**ఇ-వేలము సహిత అమ్మకము కొరకు బహిరంగ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తి(లు) అమ్మకము కొరకు 15 రోజుల ఇ-వేలము అమ్మకము ప్రకటన

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) వారు సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదవబడుతూ SARFAESI యాక్ట్‌లోని క్రింద తెలిపిన నిబంధనలు అనుసరించి బకాయిలు మరియు తదుపరి వడ్డీ చార్జీలు మరియు ధరలు మొ॥గు వాటిని వసూలు చేసుకొనుటకు క్రింద ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై క్రింద తెలిపిన వివరముల ప్రకారం వెబ్‌సైట్: motilaloswalhf.com ద్వారా అమ్మబడును.

ఇ-వేలము తేది మరియు సమయం: తేది: 25.01.2025న ఉ. 11.30 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

| | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణఖాతా | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్థిరాస్తి వివరణ | రిజర్వు ధర, ధరావత్తు & ధరావత్తు దాఖలుకు చివరితేదీ |
|---|---|---|---|---|
| 1 | LAN: LXHYB00417-180068315 బ్రాంచ్: హైదరాబాద్ రుణగ్రహీత: లింగా రెడ్డి కుడుముల సహ-రుణగ్రహీత: కుడుముల సురేందర్ రెడ్డి హామీదారు : వాకిటి రాజశేఖర్ రెడ్డి | 25.05.2021 నాటికి రూ. 16,64,702/- (రూపాయలు పదహారు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల రెండు మాత్రమే) | తెలంగాణ - 500079, హైదరాబాద్, జిహెచ్ఎంసి, సరూర్‌నగర్ మండలం, కర్మాన్‌ఘాట్ గ్రామం, గ్రీన్ పార్క్ కాలనీ, రోడ్డు నం. 3, బ్లాక్ నం. 8, వార్డు నం. 8, సర్వే నం 250-260, 263-304 లోని తూర్పు భాగము ఫ్లాట్ నం. ఎ/141. | రిజర్వు ధర: రూ. 19,00,000/- (రూపాయలు పంతొమ్మిది లక్షలు మాత్రమే) ధరావత్తు: రూ. 1,90,000/- (రూపాయలు ఒక లక్ష తొంభై వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్‌కు ఆఖరి తేది: 24.01.2025 |
| 2 | LAN: LXHYB00319-200073995 బ్రాంచ్: హైదరాబాద్ రుణగ్రహీత: సంగీత గుప్తా సహ-రుణగ్రహీత: మనోజ్ గుప్తా | 22.11.2021 నాటికి రూ. 20,99,475/- (రూపాయలు ఇరవై లక్షల తొంభై తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై ఐదు మాత్రమే) | తెలంగాణ-500090, కె వి రంగారెడ్డి, బాచుపల్లి మండలం, నిజామ్‌పేట గ్రామం, బాలాజీ నగర్ కాలనీ, రోడ్డు నం.7, సర్వే నం. 233/11 మరియు 233/12, ప్లాట్ నం. 34 & 35, సాధికా ప్రైడ్, 3వ అంతస్తు, ఫ్లాట్ నం. 304. | రిజర్వు ధర: రూ. 21,00,000/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షలు మాత్రమే) ధరావత్తు: రూ. 2,10,000/- (రూపాయలు రెండు లక్షల పది వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్‌కు ఆఖరి తేది: 24.01.2025 |

ఇ-వేలము నియమనిబంధనలు : 1). సదరు ఇ-వేలము ముందుగా అందులో తెలిపిన ప్రొసీజర్ ప్రకారం మరియు బిడ్డు పత్రములోని తదుపరి నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడును. కావున బిడ్డర్లు బిడ్డింగ్ సమాచారం & సపోర్టు కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఆర్కా ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్ పోర్టల్ https://www.auctionbazaar.com/ ను సందర్శించవలెను. ఇ-వేలము కొరకు సెక్యూర్డ్ ఆస్తి వివరములు మరియు బిడ్డు ఫారము ఆన్‌లైన్ ద్వారా దాఖలు చేయవలెను. ఆసక్తిగల కొనుగోలుదారులు వేలం నియమ నిబంధనలు మరియు ప్రాసెస్‌ను అదే పోర్టల్‌లో చూడవచ్చును మరియు బొప్పూరి నాగరాజు - 7304997399 & పి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం - 9372705039 వారిని సంప్రదించవలెను మరియు పైన తెలిపిన వివరములు వెబ్ పోర్టల్ వద్ద లభించును మరియు వారి సెంట్రలైజ్డ్ హెల్ప్ డెస్క్:+91 8370969696కు, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com కు సంప్రదించవచ్చును.

ప్రదేశం : తెలంగాణ
తేది : 03.01.2025
సం/- అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్)
*అనువాదంలో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నచో ఇంగ్లీష్ వెర్షనే ప్రామాణికము.



HDB FINANCIAL SERVICES

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్-380009
బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించినారు మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ వారు మీ పై ముందుకుసాగెదరు. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నం. | ఎన్‌పిఏ తేది & డిమాండ్ నోటీసు తేది | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1) కూకట్‌పల్లి టైర్ సర్వీస్, ప్లాట్ నెం. 154, జిల్లెల్లగూడ, కర్మన్‌ఘాట్ క్రాస్ రోడ్, మీర్‌పేట్, హైదరాబాద్-500079, తెలంగాణ. మరియు ఇ.నెం. 18-7-297/5, వార్డ్ నం. 18. 167.20 చ.మీ.లతో, ఇమ్లిబన్, అలీ నగర్, యాకుత్‌పుర, హైదరాబాద్-500023. 2) మొహమ్మద్ అబ్దుల్ రహీం, ఇ.నెం. 18-7-297/5, అమన్‌నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 3) ఎండి అబ్దుల్ జలీల్, ప్లాట్ నెం. 154, జిల్లెల్లగూడ, కర్మన్‌ఘాట్ క్రాస్ రోడ్, మీర్‌పేట్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500079. 4) మొహమ్మద్ అబ్దుల్ అజీమ్, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 5) మొహమ్మద్ కలీమ్, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 6) నజియా బేగం, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 7) ముబీన్ సుల్తానా, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 8) ఇష్రత్ పర్వీన్, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, ఎ మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 9) ఫరీదా బేగం, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, మౌలాకా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500023. 10) నజియా బేగం, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, మౌలా కా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్-500023, తెలంగాణ. 11) ఎండి అబ్దుల్ జలీల్, ఇ.నెం. 18-7-297/5, అమన్ నగర్, మౌలాకా చిల్లా, యాకుత్‌పుర, హైదరాబాద్-500023, తెలంగాణ. | రుణ ఖాతా నెం. 9248886 & 13890485 | ఎన్‌పిఏ తేది: 03.12.2024 డిమాండ్ నోటీసు తేది: 16.12.2024 | తేది: 12.12.2024 నాటికి రూ. 24,67,231.28 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు తదుపరి వడ్డీ అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥ అదనము |

**సెక్యూరిటీల షెడ్యూల్-I:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యాకుత్‌పూర, ఇమ్లిబన్, అమన్‌నగర్, రంగేలి ఖిడ్కి వద్ద (233.00 చ.గ.లకు గాను) 55.75 చ.గ.లు తత్సమానమైన 46.61 చ.మీ.ల విస్తీర్ణములో (7.97 చ.గ.ల విస్తీర్ణముతో కామన్ ప్యాసేజ్ కలుపుకొని) మున్సిపల్ నెం. 18-7-297/5 (పిటిఐఎన్ నెం. 1071800331) తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** గృహములోని పోర్షన్, **దక్షిణం:** పొరుగువారి గృహము, **తూర్పు:** పొరుగువారి గృహము, **పడమర:** 6-0 వెడల్పుతో కామన్ ప్యాసేజ్.

**సెక్యూరిటీల షెడ్యూల్-II:** రంగేలి ఖిడ్కి వద్ద (233.00 చ.గ.లకు గాను) 55.75 చ.గ.లు తత్సమానమైన 46.61 చ.మీ.ల విస్తీర్ణములో (7.97 చ.గ.ల విస్తీర్ణముతో కామన్ ప్యాసేజ్ కలుపుకొని) మున్సిపల్ నెం. 18-7-297/5 (గ్రౌండ్ + 1వ అంతస్తులతో) నిర్మించిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** సబ్ రోడ్, **దక్షిణం:** గృహములోని పోర్షన్, **తూర్పు:** పొరుగువారి గృహము, **పడమర:** 6-0 వెడల్పుతో కామన్ ప్యాసేజ్.

తేది: 03.01.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



MOTILAL OSWAL HOME LOANS

**మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహింతుల్లా సయాని రోడ్, ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి -400025. ఇ-మెయిల్: hfquery@motilaloswal.com
CIN Number :- U65923MH2013PLC248741

**ఇ-వేలం సహిత అమ్మకము కొరకు బహిరంగ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9లోని నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 30రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) వారు సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదవబడుతూ SARFAESI యాక్ట్‌లోని క్రింద తెలిపిన నిబంధనలు అనుసరించి బకాయిలు మరియు తదుపరి వడ్డీ చార్జీలు మరియు ధరలు మొ॥గు వాటిని వసూలు చేసుకొనుటకు క్రింద ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై క్రింద తెలిపిన వివరముల ప్రకారం వెబ్‌సైట్: www.motilaloswalhf.com ద్వారా అమ్మబడును.

ఇ-వేలము తేది మరియు సమయం: తేది: 10.02.2025న ఉ. 11.30 గం.ల నుండి సా. 05.00 గం.ల వరకు (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణఖాతా | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్థిరాస్తి వివరణ | రిజర్వు ధర, ధరావత్తు & ధరావత్తు దాఖలుకు ఆఖరి తేది |
|---|---|---|---|---|
| 1 | LAN: LXMOWAR220-210509521 బ్రాంచ్: వరంగల్ రుణగ్రహీత: బిక్షపతి మన్నె సహ-రుణగ్రహీత: స్వరూప మన్నె | 09-07-2024 For Rs. 12,96,619/- (రూపాయలు పన్నెండు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల పంతొమ్మిది మాత్రమే) | తెలంగాణ, వరంగల్ - 506166, బాప్టిస్ట్ చర్చి దగ్గర, తెలంగాణ, ఎస్ఆర్ఓ వరంగల్ కోట, వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, ఖిల్లా(కోట)-వరంగల్ మండలం, మమ్నూర్ గ్రామం, బాప్టిస్ట్ చర్చి దగ్గర, ఇ.నం. 40-3-188/1 | రిజర్వు ధర: రూ. 13,00,000/- (రూపాయలు పదమూడు లక్షలు మాత్రమే) ధరావత్తు: రూ. 1,30,000/- (రూపాయలు ఒక లక్ష ముప్పై వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్‌కు ఆఖరి తేది: 09.02.2025 |
| 2 | LAN: LXHAB00419-200074652 బ్రాంచ్: హబ్సిగూడ రుణగ్రహీత: సత్యనారాయణ మాదాసు సహ-రుణగ్రహీత: కవిత గడ్డం | 11-05-2023 For Rs. 24,45,028/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై ఐదు వేల ఇరవై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ 500090, రంగారెడ్డి, బృందావన్ హిల్స్ అపార్ట్‌మెంట్ ఎదురుగా, కుత్బుల్లాపూర్ మండలం, నిజాంపేట, ఫ్లాట్ నం. 101, ఇ.నం. 2-62-94/25బి | రిజర్వు ధర: రూ. 26,00,000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షలు మాత్రమే) ధరావత్తు: రూ. 2,60,000/- (రూపాయలు రెండు లక్షల అరవై వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్‌కు ఆఖరి తేది: 09.02.2025 |
| 3 | LAN: LXHYB00114-150000821 బ్రాంచ్: హైదరాబాద్ రుణగ్రహీత: షీల చంద్రిక భరత్ చల్ల సహ-రుణగ్రహీత: భరత్ కుమార్ చల్ల | 25-09-2017 For Rs. 18,84,617/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పదిహేడు మాత్రమే) | ఇండియా, తెలంగాణ, రంగారెడ్డి 500047, మల్కాజిగిరి సర్కిల్, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్, తాళ్ళబస్తీ, బి-బ్లాక్, శ్రీరామ అపార్ట్‌మెంట్స్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం. 202 | రిజర్వు ధర: రూ. 23,00,000/- (రూపాయలు ఇరవై మూడు లక్షలు మాత్రమే) ధరావత్తు: రూ. 2,30,000/- (రూపాయలు రెండు లక్షల ముప్పై వేలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్‌కు ఆఖరి తేది: 09.02.2025 |

ఇ-వేలము నియమనిబంధనలు : 1). సదరు ఇ-వేలము ముందుగా అందులో తెలిపిన ప్రొసీజర్ ప్రకారం మరియు బిడ్డు పత్రములోని తదుపరి నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడును. కావున బిడ్డర్లు బిడ్డింగ్ సమాచారం & సపోర్టు కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఆర్కా ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్ పోర్టల్ https://www.auctionbazaar.com/ ను సందర్శించవలెను. ఇ-వేలము కొరకు సెక్యూర్డ్ ఆస్తి వివరములు మరియు బిడ్డు ఫారము ఆన్‌లైన్ ద్వారా దాఖలు చేయవలెను. ఆసక్తిగల కొనుగోలుదారులు వేలం నియమ నిబంధనలు మరియు ప్రాసెస్‌ను అదే పోర్టల్‌లో చూడవచ్చును మరియు బొప్పూరి నాగరాజు - 7304997399, పివిఆర్ సుబ్రహ్మణ్యం - 9372705039 వారిని సంప్రదించవలెను మరియు పైన తెలిపిన వివరములు వెబ్ పోర్టల్ వద్ద లభించును మరియు వారి సెంట్రలైజ్డ్ హెల్ప్ డెస్క్: +91 8370969696కు, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com కు సంప్రదించవచ్చును.

ప్రదేశం : తెలంగాణ
తేది : 03.01.2025
సం/- అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్)
*అనువాదంలో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నచో ఇంగ్లీష్ వెర్షనే ప్రామాణికము.



Chola Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల యొక్క అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు)లను సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/ సంబంధిత రుణగ్రహీతలు / తనఖాదారులు (మరణించినందున) యొక్క న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| | [A] | [B] | [C] | [D] | [E & F] | [G] |
|---|---|---|---|---|---|---|
| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తాలు (సెక్యూర్డ్ రుణాలు) | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | స్వాధీనత స్వభావము | రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | వేలం తేది & సమయం |
| 1. | Loan Account No.: HL02ALG000008101 1. శేఖర్ తాటికొండ 2. ధనలక్ష్మి తాటికొండ ఇరువురి నివాసం: 8-26/జి/3, డి. వెంకట్‌రెడ్డి హౌస్, రెడ్డి కాలనీ, శాంతినికేతన్ స్కూల్, నార్కెట్‌పల్లి- 508 254, తెలంగాణ. మరియు: ప్లాట్ 50 & పార్ట్ 51, సర్వే నెం. 134, 135, 136 & 140, మానస రెసిడెన్సీ, సూర్యాపేటరోడ్, కిమ్స్ దగ్గర, నార్కట్‌పల్లి- 508 254, తెలంగాణ. | తేది: 21.12.2024 నాటికి రూ. 29,74,780/- (రూ. ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల ఏడు వందల ఎనభై మాత్రమే) | తెలంగాణ, నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మండలం, మాద యడవెల్లి గ్రామం, "మానస రెసిడెన్సీ" వద్ద ఉన్న ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా 133.33 చ.గ.లు = 111.48 చ.మీ.ల విస్తీర్ణము కలిగి ఉండి రెసిడెన్షియల్ జోన్‌లోని సర్వే నెం.లు 134, 135, 136 & 140 లలోని ప్లాట్ నెం.లు 50 (భాగము) మరియు 51 (భాగము) లోని ఖాళీ ఇంటి యొక్క సంపూర్ణ యజమానులు మరియు స్వాధీనదారులు అయిన విక్రయదారులు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.50లోని భాగము, **దక్షిణం:** ప్లాట్ నెం.51లోని భాగము, **తూర్పు:** ప్లాట్ నెం.లు 35 & 34, **పడమర:** 30'-0" వెడల్పు రోడ్డు. | స్వాధీనత | రూ. 24,70,581/- (రూ. ఇరవై నాలుగు లక్షల డెబ్బై వేల ఐదు వందల ఎనభై ఒక్కటి మాత్రమే) / రూ.2,47,058/- (రూ. రెండు లక్షల నలభై ఏడు వేల యాభై ఎనిమిది మాత్రమే) | 20.01.2025న మ. 02.00 గం॥ల నుండి సా.04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి ఆటోమెటిక్ పొడిగింపులతో) |
| 2. | Loan Account No.: HL11GAO000033714 & HL04GAO000007453 1) శ్రీ/శ్రీమతి. సతీష్ రాపాక 2) శ్రీ/శ్రీమతి రాపాక శైలజ ఇరువురి నివాసం: ఇం.నం. 8-17, మార్కెట్ యార్డ్ ఎదురుగా, తిరుమలగిరి మండలం, నల్గొండ, తిరుమలగిరి, తెలంగాణ, తుంగతుర్తి - 508223. మరియు: ఇం.నెం. 3-5-161/1, సర్వే నెం. 36, జమ్మాయిగడ్డ ఏరియా, బి. మాధారం గ్రామం, సూర్యాపేట్ జిల్లా. తెలంగాణ జమ్మాయిగడ్డ పార్క్ దగ్గర సూర్యాపేట-508 213, మరియు సర్వే నం. 36, ఇం.నెం. 3-5-161/1, జమ్మిగడ్డ, పాత హైదరాబాద్ నుండి విజయవాడ హై వే రోడ్ సమీపాన, సూర్యాపేట టౌన్ & మున్సిపల్ పరిధి, సూర్యాపేట మండలం, సూర్యాపేట జిల్లా. పాత హైదరాబాద్ నుండి విజయవాడ బై పాస్ రోడ్ దగ్గర, సూర్యాపేట-508213. | తేది: 21.12.2024 నాటికి రూ. 40,45,007/- (రూ. నలభై లక్షల నలభై ఐదు వేల ఏడు మాత్రమే) | సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట్ జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ అధికార పరిధిలోని సూర్యాపేట్ మున్సిపాలిటీ జిల్లా, మాదారం రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న మొదటి అంతస్తులో 207.00 చ.అ.ల ఏరియాతో నిర్మించబడిన ఆర్‌సిసి మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 268.00 చ.అ.ల విస్తీర్ణము గల ఎ.సి.షీట్, 604.00 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడి ప్రదేశముతో 242.00 చ.గ.లు (లేదా) 202.34 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-5-161/1 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 29'-6" అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** కాసీం సాహెబ్ ఇల్లు, **ఉత్తరం:** రహీం ఇల్లు, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు. | స్వాధీనత | రూ. 55,57,500/- (రూ. యాభై ఐదు లక్షల యాభై ఏడు వేల ఐదు వందలు మాత్రమే) / రూ. 5,55,750/- (రూ. ఐదు లక్షల యాభై ఐదు వేల ఏడు వందల యాభై మాత్రమే) | |

• తనిఖీ తేది & సమయం: 16.01.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య • కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
• పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 17.01.2025న సా. 05.00 గం॥ల వరకు

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీ కొరకు లేదా బిడ్ డాక్యుమెంట్ పొందుటకొరకు లేదా ఏవైన ఇతర విచారణల కొరకు ఏదేని సహాయం కోసం శ్రీ మల్యాల రవికిరణ్, సంప్రదించు నెం.9550507572 మరియు ఇ-మెయిల్ ఐడి: ravikiranmg@chola.murugappa.com /శ్రీ మహ్మద్ అబ్దుల్ ఖ్యావి, సంప్రదించు నెం.7305990872, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.

తేది: 02.01.2025
ప్రదేశం: నల్గొండ/ సూర్యాపేట్, తెలంగాణ.
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున



# అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !

సంపాదకీయం

వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు zzసంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటి తుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతున్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండిరచిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి.భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రిమక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

# వేడెక్కిన ఢిల్లీ రాజకీయం

పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం

**న్యూఢిల్లీ, నినాదం:**

అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజ్రీవాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజ్రీవాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజ్రీవాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజ్రీవాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్దాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజ్రీవాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజ్రీవాల్‌కు మరో లేఖ రాశారు.




# ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు



## అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం

లక్నో :

ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది.ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్యర్ర వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు.ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మా నంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడా లను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బల్లెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు.

## కుంభమేళాలో నాగ సాధువులు

ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే

కుంభమేళా లాంటి ప్రత్యేక సమయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏక తాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువ మంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి ప్రణాళికలు

### నిర్మాణం 3.4 లక్షల చెట్లు తొలగించాలని నిర్ణయం 353కుటుంబాలను తరలించాల్సిక తప్పదు

తిరువనంతపురం :

శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడిరచారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్‌ఆర్‌ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చరీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

# చిన్మోయ్ కృష్ణ దాస్‌కు దక్కని బెయిల్

## 11మంది లాయర్ల బృందం ప్రయత్నాలు విఫలం

**ఢాకా :**

దేశ ద్రోహం నేరారోపణతో బంగ్లాదేశ్‌లో అరెస్టయి జైల్లో ఉన్న హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్‌కు ఊరట లభించలేదు. ఆయన బెయిల్ పిటిషన్‌ను చటోగ్రామ్‌లోని కోర్టు తిరస్కరించింది. బెయిల్ కోసం 11 మంది లాయర్ల బృందం ప్రయత్నించినప్పటికీ అది ఫలించలేదు. బంగ్లాదేశ్‌లోని చటోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో 30 నిమిషాల పాటు ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. చిన్మయ్ అరెస్టు అనంతర పరిణామాలను దృష్టిలోపెట్టుకొని గురువారం న్యాయస్థానం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రస్తుతానికి ఆయనకు బెయిల్ ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది.బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. అక్కడ బంగ్లా జాతీయ జెండాను అగౌరవ పరిచారనే అభియోగాలపై 2024 నవంబరు 25న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా.. అతడిపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా.. ఆయన పైనా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ.. 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. హిందూ సాధువు చిన్మోయ్ కృష్ణ దాస్ బంగ్లాదేశ్‌లో నెల రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఈ క్రమంలో కూడా ఆయనకు మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. గురువారం చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరిపి ఆయన బెయిల్‌ను తిరస్కరించారు. దీంతో చిన్మయ్ దాస్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ విచారణ సమయంలో 11 మంది న్యాయవాదులతో కూడిన బెంచ్ విచారణలో పాల్గొన్నా కూడా, చిన్మోయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించలేదు. అంతకుముందు డిసెంబర్



11న బంగ్లాదేశ్ కోర్టు దాస్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను విధానపరమైన లోపాల కారణంగా తిరస్కరించింది. ఇది చాలా బాధాకరమైన వార్త అని కోల్‌కతా ఇస్కాన్ వీపీ రాధా రామన్ అన్నారు. ప్రపంచం మొత్తం దీన్ని గమనిస్తోందన్నారు. కొత్త సంవత్సరంలో చిన్మయ్ ప్రభుకి స్వేచ్ఛ లభిస్తుందని అందరూ ఆశించారని పేర్కొన్నారు. అయితే 42 రోజుల తర్వాత కూడా ఈరోజు విచారణలో ఆయన బెయిల్ తిరస్కరించబడిరది. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆయనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.చిన్మోయ్ కృష్ణ దాస్‌పై బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచినట్లు ఆరోపణలు పెడుతూ దేశద్రోహం కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో ఆయన తరఫున న్యాయవాది అపూర్బా కుమార్ భట్టాచార్జీ నేతృత్వంలో బంగ్లాదేశ్ న్యాయవాదులు వాదిస్తున్నారు. 2024 నవంబర్ 25న ఛటోగ్రామ్‌లోని హజ్రత్ షాజలాల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి చిన్మోయ్ కృష్ణ దాస్‌ను అరెస్టు చేసిన తరువాత, బంగ్లాదేశ్ న్యాయవాదుల బృందం ఈ కేసును విచారిస్తోంది. చిన్మోయ్ కృష్ణ దాస్ అరెస్టు తరువాత 2024 నవంబర్ 25న చటోగ్రామ్‌లోని న్యాయస్థానం ఆయనపై దేశద్రోహం కేసులో విచారణ ప్రారంభించారు. ప్రస్తుతం ఆయన జైలులో ఉన్నప్పటికీ, ఆయన తరఫున న్యాయవాదులు బెయిల్ కోసం

అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఛాతీ నొప్పి కారణంగా న్యాయవాది చిన్మోయ్ కృష్ణ దాస్ కార్డియాలజీ విభాగంలో చేరారు. భౌతిక అస్వస్థత కారణంగా జనవరి 2న చిట్టగాంగ్ కోర్టులో దేశద్రోహం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న చిన్మోయ్ కృష్ణ విచారణకు ఆయన హాజరుకాలేదు. చిన్మయ్ దాస్ అరెస్టుపై, దాస్ బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణల గురించి ఢాకా పోలీసులు తెలిపారు. చిన్మయ్ దాస్‌పై బీఎన్పీ మాజీ నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఈ ఆరోపణలు చేశారు. అక్టోబర్ 25న చిట్టగాంగ్‌లో హిందూ సంఘాల ర్యాలీ జరిగిందని ఖాన్ ఆరోపించారు. అక్కడే చిన్మోయ్ దాస్, మరో 18 మంది వ్యక్తులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారని అన్నారు. అయితే ఆ సమయంలో బీఎన్పీ నేతగా ఉన్న ఫిరోజ్ ఖాన్ పార్టీ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే బీఎన్‌పీ నుంచి బహిష్కరించబడ్డారు.

# అమరావతిలో రూ.2,733 కోట్ల పనులకు పచ్చజెండా




- ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు ఓకే
- మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం
- పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టులు
- తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచాలని నిర్ణయం
- 14 అంశాల ఎజెండాలకు ఏపి క్యాబినెట్ ఆమోదం

**అమరావతి :** అమరావతిలో రూ.2,733 కోట్లతో చేపట్టనున్న పనులతో పాటు సీఆర్‌డీఏ 44వ సమావేశంలో నిర్ణయం తీసుకున్న రెండు పనులకు ఎపి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు అంగీకారం తెలిపింది.భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారంపై సమావేశంలో చర్చ జరిగింది. అనుమతులు జారీ చేసే అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరిగినది. మంత్రివర్గ సమావేశంలో 14 అంశాల ఎజెండాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చ జరిగింది. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్ రానున్నారు. వైజాగ్ పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో కొత్తగా 19పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 100 పడకలకు పెంచేందుకు, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి అంగీకారం తెలిపింది. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రామాయపట్నంలో బీపీసీఎల్ గ్రీ÷నైరీ, కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నంద్యాల, వైఎస్ఆర్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ఏర్పాటుకు మంత్రివర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు సమాచారం.అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ.83 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ పట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ.80 కోట్ల పెట్టుబడులకు అమోదంశ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ.1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చింది. వీటితో పాటు చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించనున్న స్థలంపై క్యాబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ఎస్ఐపిబి అమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. ఈ పెట్టుబడులు వలన 2,63,411 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. నెల్లూరు జిల్లా రామయ్యపట్నం లో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి అమోదం తెలపనుంది. దీని వలన 2,400 మందికి ఉపాధి కలగనుంది. మొత్తం 9 మిలియన్ మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో ఐదు బ్లాకుల్లో రానున్న ఈ ప్రాజెక్టులో టౌన్‌షిప్, లెర్నింగ్ సెంటర్, రిఫైనరీ, పెట్రోకెమికల్స్ యూనిట్స్, క్రూడ్ ఆయిల్ టెర్మినల్, గ్రీన్ హెచ్2, అడ్మినిస్ట్రేషన్ బ్లాకులు నిర్మించ నున్నారు. వచ్చే 20 ఏళ్లలో ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి రూ. 88,747



కోట్ల ఆదాయం రానుంది.. 2029లోగా మొత్తం ప్రాజెక్టు పూర్తి కానుంది. విశాఖపట్నంలోని మిలీనియం టవర్స్‌లో 2,08,280 చదరపు అడుగుల విస్తీర్ణంలో టీసీఎస్ రూ. 80 కోట్ల పెట్టుబడులకు అమోదం తెలపనుంది. దీంతో 2 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లా, గుడిపల్లిలో ఆజాద్ మొబిలిటీ ఇండియా లిమిటెడ్ సంస్థ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ట్రక్కులు, బస్సులు, బ్యాటరీ ప్యాక్‌ల కోసం ఈ సంస్థ రూ. 1,046 కోట్ల పెట్టుబడిలకు క్యాబినెట్ అమోదం తెలపనుంది. దీని ద్వారా 2,381 మందికి ఉపాధి కలుగనుంది..దీనికి కూడా క్యాబినెట్ ఆమోదం తెలపనుంది.. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు.. వీటితోపాటు సీఎం చంద్రబాబు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని పేర్కొన్న రాష్ట్రంలోని నదుల అనుసంధానం గోదావరి టూ బనకచర్ల ప్రాజెక్టుపై క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గడిచిన ఆరు నెలల పాలన రానున్న ఏడాది పాలనలో తీసుకురావాల్సిన మార్పులు చేర్పులపై మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మంత్రులందరి నుంచి పర్ఫామెన్స్ రిపోర్టులను తీసుకున్న సీఎం... వాటి పైన, తన వద్ద ఉన్న రిపోర్టుల వివరాలతో కలిపి క్యాబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

## ముండ్లమూరులో మరోసారి భూకంపనలు



**అమరావతి:**ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. గురువారం మధ్యాహ్నం జిల్లాలోని రేపాయి, ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో సెకన్ పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గత నెల ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలంలో గత నెల 21,22వ తేదీల్లో వరుసగా ఉదయం 10.35 నుంచి 10.40 గంటల మధ్య కొన్ని క్షణాలపాటు రెండురోజులు భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు లోనయ్యారు. ముండ్లమూరు, శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిందని స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తాజాగా గురువారం కూడా ఇదే మండలంలోని పలు గ్రామాల్లో భూమి కంపించడం ఆందోళనకు గురి చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

## అమరావతి నిర్మాణంలో మరింతవేగం

**- త్వరగా పనులు పూర్తి చేసేలా కార్యాచరణ**
**- నిధులకు కేబినేట్ ఆమోదంతో తొలగనున్న అడ్డంకులు**

**అమరావతి:** అమరావతి పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం వేగం పెంచింది. మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామన్న సిఎం చంద్రబాబు ప్రకటన మేరకు క్షేత్రస్థాయిలో పనుల్లో కూడా వేగం పెరిగింది. వివిధ పనులకు సంబంధించి నిధుల సమీకరణ జరిగింది. కేబినేట్‌లో కూడా రాజధాని నిర్మాణాలకు ఆమోదం లభించడంతో ఇక పనుల్లో మరింత వేగం పుంజుకోనుంది. ఈ క్రమంలో కొత్త ఏడాది తొలిరోజున పలు పనులకు ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు(ఏడీబీ) రుణంతో రాజధానిలో చేపట్టబోయే ఐదు పనులకు సీఆర్డీఏ, అమరావతి డెవలంఎమెంట్ కార్పొరేషన్(ఏడీసీ) వేర్వేరుగాటెండర్లు ఆహ్వానించాయి. రూ.2,323.25 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టాయి. సీఆర్డీఏ ఆధ్వర్యంలో రెండు ఎల్పీఎస్ జోన్లలో మౌలిక వసతుల కల్పన, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయాల్లో మిగిలిన పనులు చేసేందుకు బిడ్లను ఆహ్వానించారు. ఈ నెల 22 మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు సాంకేతిక బిడ్లను తెరవనున్నారు. వరద నియంత్రణ, ట్రంక్ ఇన్‌ఫ్రా పనుల కోసం ఏడీసీ టెండర్లు పిలిచింది. రాజధాని నగరం జోన్ 1ఏ పరిధి నెక్కల్లులోని కొంతభాగంలో ఎల్పీఎస్ లేఔట్లలో రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రెయిన్లు, విద్యుత్తు, ఇంటర్నెట్ కేబుల్ వేసేందుకు డక్ట్‌ల నిర్మాణం, అవెన్యూ తదితర పనుల్ని రూ.448.32 కోట్లతో చేపట్టనున్నారు. జోన్ 1బి ప్రాంతం నెక్కల్లు, శాఖమూరులోని ఎల్పీఎస్ లేఔట్లలోని కొన్నిభాగాల్లో తాగునీటి పైపులైన్లు, పచ్చదనం అభివృద్ధి, తాగునీరు, మురుగునీరు, విద్యుత్తు తీగల కోసం డక్ట్‌ల నిర్మాణ పనులు చేపడతారు. ఇందుకు రూ.588.04 కోట్లతో టెండర్లు పిలిచారు. ఎమ్మెలే, ఎమ్మెల్సీ, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస సముదాయాలకు సంబంధించిన 18 టవర్లలో రూ.434.32 కోట్లతో విద్యుత్తు, ప్లంబింగ్, శానిటరీ వస్తువుల ఏర్పాటు, సెక్యూరిటీ, అగ్నిమాపక వ్యవస్థ ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నారు. నీరుకొండ రిజర్వాయర్ వద్ద మిగిలిపోయిన వరద నియంత్రణ పనులను రూ.470.75 కోట్లతో చేపట్టనున్నారు. బిడ్ల దాఖలుకు 22 వరకు గడువు ఇచ్చారు. రాజధానిలో మిగిలిన రోడ్లు, వర్షపు నీటి మళ్లింపు డ్రెయిన్లు, పాదచారుల బాటలు, సైకిల్ ట్రాక్‌లు, పచ్చదనం అభివృద్ధి, వీధి దీపాలు తదితర పనులకు రూ.381.82 కోట్లతో టెండర్లు పిలిచారు. వీటికి ఈ నెల 23 వరకు గడువు ఇచ్చారు. ఇదే క్రమంలో గురువారం జరిగిన కేబినేట్‌లో కూడా వివిధ పనులకు సంబంధించిన కేటాయింపులకు ఆమోదం లభించింది. సిఆర్‌డిఎ పరిధిలో ఇక పనులను త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వం పూనుకుంది.

## కానిస్టేబుల్ పరుగు పందెంలో అపశృతి : అస్వస్థతకు గురై యువకుడి మృతి

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలో అపశ్రుతి చోటు చేసుకుంది. కృష్ణా జిల్లాలో గురువారం జరిగిన 1600 మీటర్ల పరుగు పందెంలో ఏ కొండూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్(26) అనే యువకుడు తీవ్ర అస్వస్థతకు లోనై కిందపడిపోయాడు. దీంతో పోలీసు సిబ్బంది వెంటనే చికిత్స కోసం యువకుడిని ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో డిసెంబర్ 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు ఫిజికల్ మెజర్‌మెంట్, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లు జరుగుతున్నాయి. దీంట్లో భాగంగా ప్రతి రోజూ ఆయా కేంద్రాల్లో 600 మంది చొప్పున అభ్యర్థులకు ఈవెంట్లు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రంలో 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబర్ 28న నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించి ఫిబ్రవరి 5న ప్రిలిమ్స్ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95,209 మంది అభ్యర్థులు ఫిజికల్ టెస్టులకు ఎంపికయ్యారు.





# బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేత

### సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి: రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. నిందితుడు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అని వ్యాఖ్యానించింది. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. పిటిషనర్‌కు పూర్వ నేర చరిత్ర ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. అనుచిత పోస్టుల వ్యవహారంలో నమోదైన 2 కేసుల్లో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలైందని చెప్పారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యవహారంలో బోరుగడ్డ అనిల్‌పై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయన బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకోగా.. తాజాగా గురువారం హైకోర్టు కొట్టివేసింది. వైకాపా అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో బోరుగడ్డ అనిల్ అరాచకానికి హద్దే లేకుండా పోయింది. పోలీసులు సైతం అతనివైపు చూడాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాడు. గుంటూరు నగరానికి చెందిన అనిల్.. కేంద్ర మంత్రిగా పని చేసిన రాందాస్ అఠావలె అనుచరుడిగా చెప్పుకొంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడు. జగన్‌ను అన్నా అని సంబోధిస్తూ తానూ పులివెందులకు చెందినవాడినేనంటూ వైకాపాతో అంటకాగాడు. జగన్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలు, ప్రతిపక్ష నేతలపై సభ్యసమాజం తలదించుకునేలా సామాజిక మాధ్యమాలు, టీవీ డిబేట్‌లలో ఇష్టానుసారం దూషణలు చేశాడు. వైకాపా ఐదేళ్ల పాలనలో జగన్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా వారిపై అసభ్యకర పదజాలంతో విరుచుకు పడేవాడు. జగన్‌ను వ్యతిరేకిస్తూ మాట్లాడితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ప్రతిపక్షాలకు చెందిన మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడి



దూషించేవాడు. అప్పట్లో జగన్ పేరు చెప్పి గుంటూరు నగరంలో దందాలు, దౌర్జన్యాలతో హల్‌చల్ చేశాడు. నాడు అధికార పార్టీ వైకాపా అండదండలు ఉండటంతో ఇష్టారాజ్యంగా చెలరేగిపోయాడు. జగన్ పేరు చెబుతుండటంతో పోలీసుల అతని వైపు కన్నెత్తి చూడలేదు.

MOTILAL OSWAL
HOME LOANS

**మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025, ఇ-మెయిల్ : hfquery@motilaloaswal.com,
CIN Number : U65923MH2013PLC248741

**ఇ-వేలము సహిత అమ్మకము కొరకు బహిరంగ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తి(లు) అమ్మకము కొరకు 30 రోజుల ఇ-వేలము అమ్మకము ప్రకటన ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) వారు సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9తో చదవబడుతూ SARFAESI యాక్ట్‌లోని క్రింద తెలిపిన నిబంధనలు అనుసరించి బకాయిలు మరియు తదుపరి వడ్డీ చార్జీలు మరియు ధరలు మొ॥గు వాటిని వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన తనఖా పెట్టిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై క్రింద తెలిపిన వివరముల ప్రకారం వెబ్‌సైట్: motilaloswalhf.com ద్వారా అమ్మబడును.

ఇ-వేలము తేది మరియు సమయం: తేది: 10-02-2025న ఉ. 11.30 గం.ల నుండి సా.5.00 గం.ల వరకు (ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ రుణఖాతా | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్థిరాస్తి వివరణ | రిజర్వు ధర, బయానా & బయానా దాఖలు చేయుటకు ఆఖరి తేది |
|---|---|---|---|---|
| 1 | LAN: LXMOVIJAYW722-230661330 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: బాల కిషోర్ తటవర్తి సహ-రుణగ్రహీత: నాగ సత్యవతి యెందురి | 10-07-2024 రూ. 25,21,675/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల డెబ్బై ఐదు మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా, వుయ్యూరు 521165, వుయ్యూరు మండలం 0 0, వుయ్యూరు నగర పంచాయతీ, సర్వే నెం. 592, కాటూరు రోడ్, తాతయ్య గారి బజార్, రామచంద్ర హైట్స్, మూడవ అంతస్తు, ఫ్లాట్ నం: T 2, డోర్ నం: 8-244 దగ్గర. | రిజర్వ్ ధర: రూ. 28,00,000/ (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షలు మాత్రమే) బయానా: రూ. 2,80,000/ (రూపాయలు రెండు లక్షల ఎనభై వేలు మాత్రమే) బయానా డిపాజిట్ చివరి తేదీ: 09-02-2025 |
| 2 | LAN: LXGUN00419-200073015 బ్రాంచ్: గుంటూరు రుణగ్రహీత: మన్నవ గోపాలరావు సహ-రుణగ్రహీత: శ్రీ మన్నవ విజయ్ | 08-05-2024 రూ. 9,59,782/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై రెండు మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్ 522017, గుంటూరు జిల్లా, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర గుంటూరు, ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్, వట్టిచెరుకూరు మండలం, కర్నూతల్ గ్రామపంచాయతీ, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, డివిజన్ నెం. 186/ఎ, డోర్ నెం. 2-19. | రిజర్వ్ ధర: రూ. 10,00,000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే) బయానా: రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) బయానా డిపాజిట్ చివరి తేదీ: 09-02-2025 |
| 3 | LAN: LXVIJ00118-190072298 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: శ్రీ కర్రా శ్రీను సహ-రుణగ్రహీత: శ్రీమతి కర్రా శైలజ | 06-09-2024 రూ. 10,36,473/- (రూపాయలు పది లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల డెబ్బై మూడు మాత్రమే) | ఆంధ్రప్రదేశ్, కృష్ణా, పమిడిముక్కల మండలం. 0 0 Sbi 521247 దగ్గర, మేడూరు పంచాయతీ, R S.నెం-613/1, డోర్ నెం-2-63. | రిజర్వ్ ధర: రూ. 11,00,000/- (రూపాయలు పదకొండు లక్షలు మాత్రమే) బయానా: రూ. 1,10,000/- (రూపాయలు ఒక లక్షా పదివేలు మాత్రమే) బయానా డిపాజిట్ చివరి తేదీ: 09-02-2025 |
| 4 | LAN: LXVIJ03419-200074941 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: పెంటెల సురేష్ సహ-రుణగ్రహీత: పెంటెల అనూష | 09-07-2024 రూ. 21,11,557/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల పదకొండు వేల ఐదు వందల యాభై ఏడు మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా, నందిగామ 521185, 0 0 ఓల్డ్ పవర్ ఆఫీస్ దగ్గర, ఆర్ ఎస్ నం:662/2, రైతుపేట నందిగామ, ఆర్ ఎస్ నెం. 662/2, డి.నెం.8-108. | రిజర్వ్ ధర: రూ. 22,00,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే) బయానా: రూ. 2,20,000/- (రూపాయలు రెండు లక్షల ఇరవై వేలు మాత్రమే) బయానా డిపాజిట్ చివరి తేదీ: 09-02-2025 |
| 5 | LAN: LXVIJ01317-180067826 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: శిరీష జయ లక్ష్మి గుడిపాటి సహ-రుణగ్రహీత: హామీదారు: ఆకుల మహేశ్వర రావు | 11-05-2023 రూ. 10,14,380/- (రూపాయలు పది లక్షల పద్నాలుగు వేల మూడు వందల ఎనభై మాత్రమే) | ఆంధ్ర ప్రదేశ్ 522501, ఆం.ప్ర., గుంటూరు, గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం గ్రామం, జి.పి., లూథర్ చర్చ్ రోడ్ వద్ద ఉన్న డి.నెం. 58/4. | రిజర్వ్ ధర: రూ. 10,00,000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే) బయానా: రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) బయానా డిపాజిట్ చివరి తేదీ: 09-02-2025 |
| 6 | LAN: LXGUN00117-180056967 బ్రాంచ్: గుంటూరు రుణగ్రహీత: వేల్పుల మోహన్ బాబు సహ-రుణగ్రహీత: వేల్పుల వెంకట సుబ్బయ్య | 25-05-2021 రూ. 9,40,919/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై వేల తొమ్మిది వందల పంతొమ్మిది మాత్రమే) | ఆంధ్రప్రదేశ్-523185, ప్రకాశం, చిన్న గంజాం మండలం, సంతరావూరు గ్రామం & పంచాయతీ, కమ్యూనిటీ హాల్ రోడ్, డోర్ నెం -9- 80, అస్సెన్‌మెంట్ నెం - 845, సంతరావూరు, డి నెం - 331/2. | రిజర్వ్ ధర: రూ. 11,00,000/- (రూపాయలు పదకొండు లక్షలు మాత్రమే) బయానా: రూ. 1,10,000/- (రూపాయలు ఒక లక్షా పదివేలు మాత్రమే) బయానా డిపాజిట్ చివరి తేదీ: 09-02-2025 |

నియమనిబంధనలు: 1). సదరు ఇ-వేలమును ముందుగా తెలిపిన ప్రొసీజర్ ప్రకారం మరియు బిడ్డు పత్రములోని తదుపరి నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడును. కావున బిడ్డర్లు బిడ్డింగ్ సమాచారం & సపోర్టు కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఆర్కా ఇమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్ పోర్టల్ https://www.auctionbazaar.com/ ను సందర్శించవలెను. ఇ-వేలము కొరకు సెక్యూర్డ్ ఆస్తి వివరములు మరియు బిడ్డు ఫారము ఆన్‌లైన్ ద్వారా దాఖలు చేయవలెను. ఆసక్తిగల బిడ్డర్లు వేలం నియమ నిబంధనలు మరియు ప్రాసెస్‌ను అదే పోర్టల్‌లో చూడవచ్చును. మరియు పైన తెలిపిన వెబ్ పోర్టల్ వివరములు బొప్పూరి నాగరాజు-7304997399 & పివిఆర్ సుబ్రహ్మణ్యం - 9372705039 వద్ద లభించును. మరియు వారి సెంట్రలైజ్డ్ హెల్ప్ డెస్క్:+91 8370969696కు, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com కు సంప్రదించవచ్చును.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 03.01.2025

సం/- అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు ఆస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్)

*అనువాదంలో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నచో ఇంగ్లీష్ వెర్షనే ప్రామాణికము.

## అన్ని వర్గాలను మోసం చేసిన చంద్రబాబు

### వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



**అమరావతి:** ఏపీలో ఏడు నెలల చంద్రబాబు పాలన ప్రజలను ఏడిపించే పాలనగా కొనసాగిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో 2024 వెన్నుపోటు నామ సంవత్సరంగా మిగులుపోతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. 50 శాతానికి పైగా ఉన్న మహిళలను నట్టేట ముంచారని అన్నారు. దేశంలోనే ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్నుడి జాబితాలో ప్రథమ స్థానంలో ఉన్న చంద్రబాబు పాలనలో మాత్రం వెనుకంజలో ఉన్నారని విమర్శించారు. కూటమి నాయకుల మోసాలకు రాష్ట్ర ప్రజలు బలయ్యారని వెల్లడించారు. ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు రాష్ట్రంలో ఏ మేరకు అమలవుతున్నాయో చర్చకు తాను సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గజని పాలన కొనసాగుతుందని, నారావారి నరక పాలన చూస్తున్నారని ఆరోపించారు. తల్లికి వందనం, అమ్మ ఒడి, ఫ్రీ బస్సు, ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారా అని ప్రశ్నించారు.

## బస్సులపై తెగిపడ్డ విద్యుత్ వైర్లు : దివాకర్ బస్సులు దగ్ధం



**అనంతపురం:** అనంత నగరంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సులు దగ్ధమయ్యాయి. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జేసీ దివాకర్ రెడ్డికి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు దగ్ధమయ్యాయి. బస్సులపై కేవీ 11 వైర్ తెగి నిప్పురవ్వలు పడడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు చుట్టుప్రక్కల వ్యాపించాయి. దీంతో భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో 4 బస్సులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం గురువారం తెల్లవారుజామున జరిగింది. బస్సుల వద్ద ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## స్టీల్ ఫ్యాక్టరీలో అగ్నప్రమాదం : ఏడుగురు కార్మికులకు గాయాలు



**తిరుపతి :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుదవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఫర్నేస్ బాయిలర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద శబ్దంతో బాయిలర్ పేలిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, స్టీల్‌ప్లాంట్‌లో రాత్రి షిఫ్టులో 50 నుంచి 70 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా బీహార్‌వాసులేనని స్థానికులు చెబుతున్నారు. యాజమాన్యం వివరాలు చెప్పకుండా గోప్యత పాటిస్తుండటంతో అంతా అయోమయం నెలకొంది.

## కోటిమంది టిడిపి కార్యకర్తలకు బీమా

### యునైటెడ్ ఇండియాతో టిడిపి ఒప్పందం

అమరావతి : కోటి మంది తెదేపా కార్యకర్తల బీమాకు మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈమేరకు యునైటెడ్ ఇండియా కంపెనీతో పార్టీ తరఫున ఎంవోయూ చేశారు. జనవరి 1 నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్‌ను రూపొందించారు. ఉండవల్లిలోని నివాసంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా కార్యకర్తలకు ప్రమాద బీమా వర్తించనుంది. కోటి మంది కార్యకర్తల కోసం ఒకేసారి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం జనవరి 1, 2025 నుంచి డిసెంబర్ 31, 2025 వరకు కోటి మంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకు రూ.138 కోట్లు ఖర్చు చేశారు. గత ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్టు తరఫున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ఆళ్లపల్లి జనవరి 2 నినాదం న్యూస్ :** ఉచిత వైద్య శిబిరం మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గొత్తికోయ గుంపులో గురువారం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరం తదితర రోగులకు మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నరేష్, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ఏఎన్ఎం సుగుణ, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

### -అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జనవరి 2:( నినాదం న్యూస్):** మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నేడే భారతీయ తొలి ఉపాధ్యాయురాలు వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి

**ఖమ్మం, జనవరి02( నినాదం న్యూస్):** నేడు నిర్వహిస్తున్న వీరనారి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని, వీరనారీమణుల ఆశయ సాధన సమితి వీర నారీ మాత సావిత్రీబాయిపూలే ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు: భూక్యాఉపేంద్రబాయి అన్నారు.గురువారం సంఘ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రేపు జరగబోయే సావిత్రిబాయి పూలే జయంతి సభను జయప్రదం చేయాలని ఈ సమావేశంలో ఆమె విజ్ఞప్తి చేశారు కార్యకర్తలు బహుజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ జయంతిని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు అదేవిధంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే, నిజమైన భారతీయ స్త్రీ తత్వానికి ప్రతీక. ఆమె కేవలం సంఘ సంస్కర్త. రచయిత్రి మాత్రమే కాదూ. ఆమె భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరు. స్త్రీ సాధికారత, అసమానతలకు విద్య ఒక్కటే పరిష్కారం అని నమ్మిన దార్శనికురాలు ఆమె. సావిత్రిబాయి పూలే 1831 లో జనవరి 3వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లాలో గల నయాగావ్ గ్రామంలో జన్మించారు. ఆధునిక భారతదేశ చరిత్రలో రాజ్యాంగ నిర్మాత డా? బి.ఆర్. అంబేద్కర్, బహుజన రాజ్య స్థాపన ఉ ధ్యమకారుడు కాన్షీరాం వంటి ఎందరో చరిత్ర సృష్టించిన చరిత్రాత్మక వ్యక్తులకు స్ఫూర్తి ఆ ప్రధాతగా నిలిచిన జ్యోతి బాఫూలే (భర్త)తో కలిసి, కులమతాలకు అతీతంగా నిమ్న వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం ఒనర్చిన సావిత్రిబాయి పూలే చిరతార్థురాలు. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు భూక్య జ్యోతి కార్యదర్శి కె.స్పందన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## దేశ ఆర్థిక సంస్కరణలో మన్మోహన్ సింగ్‌ది కీలకపాత్ర

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్


**ములుగు (ప్రతినిధి, (నినాదం న్యూస్):** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ నర్సింహారావు హయాంలో మంత్రివర్గంలో ఆర్థికశాఖ సంస్కరణలను అమలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన పునాదులు వేసిన గొప్ప నాయకులు మన్మోహన్ సింగ్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ అన్నారు. దేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సమీక్షా సమావేశంలో దేశానికి ఆయన చేసిన అన్ని రంగాల అభివృద్ధి పనులను స్మరించుకుంటు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త అని, 2004 నుండి 2024 వరకు భారత దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశ ప్రగతికి తోడ్పాటునందించి నిస్వార్థంగా ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రధాన మంత్రిగా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలలను సాకారం చేశారని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అఫ్జర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాళ్ల రాజబాబు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్ మండల మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ మండల నాయకులు చిదిరి నవీన్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తాం

### - జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

**ములుగు (ప్రతినిధి, (నినాదం న్యూస్):** అందరి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని, జిల్లాలోని పర్యటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. క్రింది స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారి వరకు మంచి పనులతో పాటు అనుకోకుండా కొన్ని తప్పుడు పనులు చేసే అవకాశం ఉంటుందని ఇలాంటి విషయాలను పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ పోషణతో పాటు ప్రజా సేవ చేయాలని తనవంతు విధులు నిర్వహిస్తారని, తాను సైతం కలెక్టర్ కాక ముందు ప్రైవేట్ కంపెనీలో నెలకు ఆరు లక్షల 50 వేల రూపాయల వేతనంతో పని చేశానని ప్రజలకు సేవ చేయాలనే తపనతో కలెక్టర్ ఉద్యోగంలో చేరానని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4 వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతో పాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సివిల్ సర్వీస్ నిపుణులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన దృష్టికి తీసుకురావాలన్నారు.



# స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

- బిఆర్ ఎస్ ఖజానా ఖాళీ చేసి అప్పులు చేసి పోయింది
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం
- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి జనవరి 02 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజక వర్గంలోని భీమదేవరపల్లి మండలం ములకనూరు లోని వెంకట సాయి గార్డెన్స్ లో మండల స్థాయి ముఖ్య నేతలు ,కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల నేతలంతా ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలి.ఎన్నికల్లో పోటీ చేసే వారు నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలి అన్నారు.గ్రామగ్రామాన పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలి.పార్టీ ఇచ్చే కార్యక్రమాలు,ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటా అవగాహన కల్పించాలి..మండలంలో ఏ గ్రామంలో సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. స్థానిక ఎన్నికల పై మంత్రి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఇప్పటి వరకు మండలంలోని గ్రామాల్లో రోడ్లు తదితర పనులు పూర్తయ్యాయి..పెండింగ్ లో ఉన్న పనులు త్వరలోనే పూర్తవుతాయి..ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం..రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాం.రైతు భరోసా త్వరలోనే ఇస్తాం ..ఈ పంట కి మాత్రమే రైతు భరోసా రాలేదు.. గతంలో చేసిన బిఆర్ఎస్ ఖజానా ఖాళీ చేసి అప్పులు చేసి పోయింది అయిన కూడా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుంది అని అన్నారు.ప్రతి గ్రామంలో 90 శాతం ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ వర్తిస్తుందిమహిళలందరికీ ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాంఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది సన్న వడ్ల కి 500 బోనస్ ఇచ్చాం గురుకుల పాఠశాలలో డైట్ చార్జీలు పెంచాం 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఏడాదిలోనే ఇంత చేశాం.10 ఏళ్లుగా వీళ్ళు ఏం చేశారో గ్రామాల్లో చర్చ చేయాలినియోజకవర్గంలో విద్య, వైద్యం,సాగునీటికి ప్రాధాన్యత కల్పిస్తాహుస్నాబాద్ గౌరవాన్ని పెంచేలా చేస్తా అని అన్నారు.ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుండాలి నిత్యం ప్రజల మధ్య ఉండాలిబీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది..ఇక్కడ కేంద్రమంత్రి ఉన్నారు . మన మండలానికి ఏమైనా చేశారాగౌరవెల్లి కాలువలకు భూసేకరణ జరుగుతుంది.. భూసేకరణ కి రైతులు సహకరించాలి వ్యవసాయానికి సాగు నీరు రావాలంటే కాలువలు పూర్తి కావాలి అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య,కొలుగురి రాజు,ఆధర రవి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్,మండల నాయకులు అన్ని గ్రామల గ్రామశాఖ అధ్యక్షులు కార్య కర్తలు పాల్గొన్నారు.

### కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులకు

## శుభాకాంక్షలు తెలిపిన గరికె ఉపేంద్రరావు





**ఖమ్మం, జనవరి02( నినాదం న్యూస్ ):** నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ,రెవిన్యూ అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఆర్ఓ రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ శ్రీలత,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరుణ, మరియు సిబ్బందికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో అధికారులకు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ పటిష్టతకు సహకరించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్,అదనపు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,రాష్ట్ర నాయకులు, ధరావత్ భాస్కర్, జానిమియా,రాజారత్నం, వజ్ర రామారావు, చర్ల శ్రీనివాసరావు, వాంకుడోత్ వెంకన్న,బంక భాస్కర్,అంగోత్ ఉపేందర్, శాంతరావు, జాడి నర్సింహారావు కామళ్ళ రవితేజ,పల్లి శ్రీకాంత్, కొంపల్లి రాజా,గంపల నరేష్, భద్రం, జనార్దన్, ఆనందరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

## ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**ఖమ్మం జనవరి02( నినాదం న్యూస్):** కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడ్డ తిరుమలపాలెం మండలం సుద్దవాగుతండా కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బానోత్ మల్లికార్జున్ ను ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్సీ %ù% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య. బిఆర్ఎస్ కార్యకర్త బానోతు మల్లికార్జున్ పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై తక్షణం చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులు తక్షణం చర్యలు తీసుకొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ కల్పించవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో వీరితోపాటు ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బానోత్ రవి, ముత్యాల అప్పారావు, మహర్షి కొల్లిపర తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను లాభదాయకంగా నడపాలి

**ఖమ్మం, జనవరి 2( నినాదం న్యూస్ ):** ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్టలతో కలిసి పరిశీలించి క్యాంటీన్ లో కుర్చొని టీ త్రాగారు. ఈ సందర్భంగా విజిల్ కలెక్టర్, క్యాంటీన్ నిర్వాహకులతో, డిఆర్డిఓతో మాట్లాడుతూ,ఇ ఇందిరా మహిళా క్యాంటీన్ వద్ద పాత్రలు కడిగేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో కలెక్టరేట్ ఉద్యోగుల డిమాండ్ ప్రకారం మెనూ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ కు వచ్చే ప్రజలు, ఉద్యోగులకు అందిస్తున్న సేవలు, భోజనం నాణ్యత, రుచిపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటు లోటుపాట్లు లేకుండా క్యాంటీన్ ను లాభదాయకంగా నడపాలని తెలిపారు.కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు రెండవ అంతస్తులో క్యాంటీన్ ఉన్నట్లు తెలిసే విధంగా కలెక్టరేట్ ఆవరణలో, బస్ స్టాప్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, క్యాంటీన్ లో బయటి భోజనం అనుమతించరాదని, ఉద్యోగులు తమ వెంట తెచ్చుకున్న భోజనాన్ని వారికి కేటాయించిన భోజనశాలలో కుర్చొని తినే విధంగా సూచించాలన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్యాసయ్య, అదనపు డిఆర్డిఓ నూరోద్దీన్, అధికారులు, తదితరులు ఉన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాటాలకు సిపిఐ (ఎం) సిద్ధం





**వైరా జనవరి 02 (నినాదం న్యూస్):** ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలకు సిపిఐ(ఎం) పార్టీ సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను జనవరి నెలలో అమలు చేయకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఖమ్మం జిల్లా వైరాలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం బాణోత్ బాలాజీ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీ పేరుతో అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని మహిళలకు ఇచ్చే నెలసరి భృతి మహిళా హామీలను ప్రాక్టికల్ గా అమలు జరిపి మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అయినా హామీలను సంపూర్ణంగా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు.పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పెన్షన్లు పెంపు మహిళలకు నెలకు 2500 రూపాయలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి పన్నెండు వేల రూపాయల పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చేయని పక్షంలో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేసేంతవరకు ప్రజా పోరాటాలకు సిపిఐ(ఎం) పార్టీ రూపకల్పన చేయడం జరుగుతుందని,ఇట్టి సమస్యలపై పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**భీమదేవరపల్లి జనవరి 02(నినాదం న్యూస్):** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ముల్కనూర్ ఎస్సై సాయిబాబు పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు గురువారం పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. మండలంలోని కొప్పూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుండగా, టీఎస్ 03 ఈఇడి 7185 రిజిస్ట్రేషన్ నంబర్ గల ట్రాక్టర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పక్క సమాచారంతో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని, డ్రైవర్ తాళ్లపల్లి మహేష్ పై కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## డిజెఎఫ్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** డీజేఎఫ్(డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు మోటపలుకుల వెంకట్ ల పిలుపుమేరకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లో గురువారం డీజేఎఫ్ మహా సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహబూబ్ అలీ మాట్లాడుతూ జాతీయ కమిటీగా ఏర్పాటు అయినా డీజేఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్) విలేకరుల హక్కుల కోసం, విలేకరులకు ప్రభుత్వం నుండి రావలసిన ఉచిత విద్య, వైద్యం,ఇంటి స్థలం మరియు ఇండ్లు అనే నినాదంతో జనవరి 10వ తేదీ నాడు ఉద్యమాల పోరుగడ్డ కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డిజెఎఫ్ సమావేశానికి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా విలేకరులు సమావేశం అయ్యి ,విలేకరుల హక్కుల కోసమే ప్రతి నిమిషం పోరాటం చేస్తున్నటువంటి డిజెఎఫ్ సమావేశానికి వేదిక డిజెఎఫ్ కుటుంబ విలేఖరులు తమ హక్కుల కోసం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ ప్రధాన కార్యదర్శి సాగాల గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కోశాధికారి ముక్క సంపత్,ఉపాధ్యక్షుడు దాగం.బుచ్చయ్య, ప్రచార కార్యదర్శి తోడే.హరీష్ రెడ్డి,సలహాదారుడు పంధిరి మధుసయ్యతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

### - చెరుకూరి పూర్ణ చంద్రరావు

**ఖమ్మం, జనవరి02( నినాదం న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించబోతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోయ చలకలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని గ్రామ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు అన్నారు.గురువారం కోయచలక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచి చెరుకూరి పూర్ణచంద్రరావు గారి ఇంటిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం కష్టాలు తొలగిపోయి అందరూ సంతోషంగా ఉండాలని కేక్ కట్ చేసి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అందరం కష్టపడి విజయం సాధించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొని కేక్ తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



## బాలికపై అత్యాచారం

**బేతంపల్లి/ఆళ్లపల్లి జనవరి 2 నినాదం న్యూస్ :** బేతంపల్లి మండలంలో ఓ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి పై పోక్సో కేసు బుధవారం రాత్రి నమోదు అయ్యింది.. బోడు ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బేతంపల్లి మండలంలోని సంపత్ నగర్ పంచాయతీ చెందిన మాలోత్ శివకుమార్ పిట్టలపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా ఇంట్లోకి వెళ్లి అత్యాచారానికి పాల్పడడంతో బాలిక గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి పట్టుకుని ప్రయత్నం చేయగా అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో తల్లిదండ్రులు బాలిక విషయం చెప్పడంతో బోడు పోలీస్ స్టేషన్లో నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ముని్సపాలిటీ నిధులతో పట్టణ అభివృద్ధి సాధ్యం

### -3వ వార్డ్ కౌన్సిలర్ కవిత-బానోత్ వీరన్న

**నర్సంపేట, జనవరి 2(నినాదం న్యూస్):** మున్సిపాలిటీ నిధులతో నర్సంపేట పట్టణా అభివృద్ధి సాధ్యమని పలు అభివృద్ధి పనులను ప్రారం భించి 3వ వార్డు కౌన్సిలర్ కవిత - బానోత్ వీరన్న అన్నారు. నర్సంపేట పట్టణం లోని 3వ వార్డులో పలు అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించిన సందర్భంగా స్థానిక 3వ వార్డు కౌన్సిలర్ భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న మాట్లాడారు.టియుఎఫ్ఐ డిసి నిధులతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల, పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని వార్డు ప్రజల సహకారంతో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్,గూడూరు సందీప్ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు,ముత్యం శ్రీనివాస్, రామగిరి యాదగిరి, మంచినీళ్ళ కృష్ణమూర్తి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## కొర్లకుంట పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరణ

**మహాముత్తారం, జనవరి 2 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్యాలెండర్ గుర్తింపు కార్డులను ఎంఈఓ పాశం సంజీవరెడ్డి అందజేశారు. పాఠశాల హెచ్ఎం ఎం. శిరీష అధ్యక్షతన విద్యార్థుల ఫోటోతో కూడిన క్యాలెండర్ మరియు గుర్తింపు కార్డుల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు క్యాలెండర్, ఐడెంటి కార్డు పంపిణీ చేసినందుకు వారి ఔదార్యాన్ని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వము వివిధ రకాలుగా ఆదుకుంటున్నదని ఉచిత విద్యలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉపాధ్యాయులు కూడా సహకారము అందిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. నేటి బాలలు రేపటి భావి భారతదేశాన్ని రక్షించే పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు ప్రశంసిస్తూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు పల్లి బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి, కుసుమ కృష్ణమోహన్, సుష్మ, రాధిక సతీష్ కుమార్ సమ్మయ్య మౌనిక తల్లిదండ్రులు రాజు, ఉమ తదితరులు పాల్గొన్నారు.




## సివిల్ సర్వీసెస్ కబడ్డీ క్రీడా పోటీలకు పొలం రవీందర్

**మహాముత్తారం, జనవరి 2 (నినాదం న్యూస్):** నేటి నుంచి 8వరకు ఢిల్లీలో నిర్వహించనున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలంపల్లికి చెందిన కబడ్డి క్రీడాకారుడు పోల రవీందర్ ఎంపికయ్యారు. రవిందర్ హైదరాబాద్ లోని పోస్టల్ డిపార్ట్ మెంట్ లా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు జనరల్ పోస్టు ఆఫీస్ చీఫ్ పోస్టు మాస్టర్ ప్రసాద్. కబడ్డి వెంకటేశ్, భూపాలపల్లి జిల్లా సెక్రటరీ పండుగ శ్రీనువాస్ యాదవ్ అభినందిచారు.



## ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**భూపాలపల్లి, జనవరి 02 (నినాదం న్యూస్):** ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రావెళ్ల కృష్ణారావు

**కోదాడ, జనవరి 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల వల్ల పది సంవత్సరాలుగా అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక్క సంవత్సరంలో అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని, యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకుపోవాలని సూచించారు. కోదాడ నియోజకవర్గంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న రావెళ్ల కృష్ణారావు ను అభినందించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకుపోవాలని సూచించారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కలెక్టరేట్ ఎదుట ధర్నా

**నర్సంపేట, జనవరి 2(నినాదం న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వైకరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ఎదుట నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పత్తి నాయక్ తండా గిరిజనులు వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు రామకృష్ణ నాయక్, మోహన్ నాయక్ లు మాగ్లాడుతూ మా తండాలో మా రాజ్యం నియోజకవర్గంలోని ఒక్క తండాను కూడా వదులుకోమన్నారు.తండాల విలీనంతో గిరిజనుల రాజ్యాధికారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆరోపించారు.గిరిజనుల అస్తిత్వం స్వయం పాలన తండాల ద్వారానే సాధ్యమన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండ లో 2000 మంది గ్రామస్తులతో గ్రామపంచాయతీ గా ఉన్న గ్రామ పంచాయతీని అమీనాబాద్ గ్రామపంచాయతీలో విలీనం చేసేందుకు కుట్రలు చేస్తున్న ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 31వ తేదీ డిసెంబర్ రోజున గ్రామసభ పేరుతో పత్తి నాయక్ తండాను స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తన సొంత గ్రామమైన అమీనాబాద్ గ్రామపంచాయతీ లో విలీనం చేసేందుకు, పోలీసులు మరియు కాంగ్రెస్ పార్టీ స్థానికేతర నాయకులతో స్పెషల్ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటుచేశారన్నారు.మా గ్రామ పంచాయతీ మాకే ఉండాలని కోరుతూ గ్రామ సభను పత్తి నాయక తండా గ్రామస్తులు తిరస్కరించారని వివరించారు.గత ప్రభుత్వం గిరిజనుల అనేక సంవత్సరాల పోరాటాలను గుర్తించి తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.మా తండాలో మా రాజ్యం పేరుతో మా యొక్క అస్తిత్వం స్వయంపాలన కోసం ఏర్పాటు చేసిన తండా లను నేడు స్వార్థం కోసం విలీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నా గ్రామ పంచాయతీని అమీనాబాద్ లో కలపకూడదని కలిపితే అనేక విధాలుగా నష్టపోతామని గ్రామస్తులు వరంగల్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించామన్నారు.అనంతరం కలెక్టర్ గారికి మేమోరండం ఇవ్వడం జరిగిందని రామకృష్ణ నాయక్, మోహన్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మరియు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాయక్ జిల్లా ఉపధ్యక్షులు మోహన్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా నాయకులు ఇస్లావత్ వీరేందర్ నాయక్ అఖిల్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్ నర్సంపేట ఇన్చార్జి, ఓ డి ఎం ఎస్ గుగులోతు రామస్వామి నాయక్ ,నల్లబెల్లి మాజీ ఎంపీపీ సారంగపాని,నెక్కొండ మాజీ ఎంపీపీ జాటోతు రమేష్,బోడ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ జాటోతు స్వామి బోడ మురళి నాయక్.శోభన్ నాయక్ సుభాష్ నాయక్ వేపచెట్టు తండా సర్పంచ్ వెంకన్న నాయక్, జాటోతు భీమ్లా నాయక్. తదితరులు పాల్గొన్నారు..



### 50 ఏళ్లుగా విద్యా కేంద్రంగా విరాజిల్లుతున్న

# మదీనా తుల్ ఉలూమ్ మదర్సా

- మదీనా తుల్ ఉలూమ్ మదర్సా స్వర్ణోత్సవాలు జయప్రదం చేయాలి
- జనవరి 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనం
- జనవరి 5న భారీ బహిరంగ సభ హాజరుకానున్న ఆధ్యాత్మిక గురువులు



**కోదాడ, జనవరి 2 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం లో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మికంగా, సామాజికంగా విరాజిలుతున్న మదీనా తుల్ ఉలుమ్ మదర్సా స్వర్ణోత్సవాలను జనవరి 4,5 తేదీల్లో జయప్రదం చేయాలని విద్యాసంస్థ వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాద్రీ రషాది, మౌలానా అహ్మద్ నద్వి లు పిలుపునిచ్చారు. గురువారం మదర్సాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు ఆధ్యాత్మిక విద్యతోపాటు సాధారణ విద్యను కూడా ఎటువంటి ప్రభుత్వ సహాయం లేకుండా గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని నాటినుండి నేటి వరకు వందలాది మంది పేద విద్యార్థులు ఆధ్యాత్మిక గురువులుగా ఉర్దూ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ ఉద్యోగాలుగా ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. ఉచిత విద్యత పాటు ఉచిత వసతి సదుపాయాలను కల్పించామన్నారు స్వర్ణోత్సవాల సందర్భంగా 50 ఏళ్లుగా పాఠశాల నుండి హాఫీస్ కోర్సులు పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.జనవరి 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనము సన్మాన కార్యక్రమం జనవరి 5వ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుండి బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి ఆధ్యాత్మిక గురువులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.పాఠశాల పూర్వ విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక గురువులు ముస్లిం సహోదరులు ఈ వేడుకలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ మౌలానా అహ్మద్ నద్వి, మౌలానా హమీద్, షేక్ నిజాం, అబ్దుల్ ఖాదిర్, ఉబేద్ రహమాన్, రఫిక్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డీలక్స్ బస్సు మహిళా ప్రయాణికులకు బహుమతులు

**చింతపల్లి, జనవరి 2(నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు గురువారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా దేవరకొండకు చెందిన సుధ, చెరుకుపల్లి కి చెందిన అనసూయ,మల్లెపల్లికి చెందిన శోభ లకుబహుమతులనుఆయన అందజేశారు.డిపో పరిధిలోని డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా ద్వారా ముగ్గురుని ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళా ప్రయాణికులు బస్సుల్లో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ ల్లో టికెట్ వెనకాల పేరు, ఫోన్ నెంబర్ రాసి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.



## మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి



**చింతపల్లి, జనవరి 2 ( నినాదం న్యూస్) :** మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రియాజ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు.మండల కేంద్రంలో గురువారం విలేకరులు తాను మాట్లాడుతూ జస్టిస్ రాజేందర్ సబార్ కమిటీ నివేదిక ప్రకారం మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. మైనార్టీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. సామాజికంగా అభివృద్ధి చెందడానికి రాజకీయ రిజర్వేషన్లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి రానున్న స్థానిక ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

## జర్నలిస్ట్ గాంధీ కుటుంబానికి అండగా ఉంటాం

**కోదాడ/రూరల్ ,జనవరి 2 (నినాదం న్యూస్):** ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. గత కొన్ని రోజుల క్రితం గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో దశదినకర్మలో పాల్గొని పుల్లయ్య చిత్రపటానికి రఘు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీని పరామర్శించి అధైర్యపరవద్దని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బంక వెంకటరత్నం, పూర్ణచంద్రరావు, నాయిని మల్లయ్య, రాయలవెంకన్న, ఎస్కే సుభాని, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## వంట కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలే

**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వంట కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కోరారు. ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో పాఠశాల వంట కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన సందర్భంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు వంట కార్మికులకు రూ. 10 వేల వేతనం, మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని, కోడిగుడ్లు, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 22 సంవత్సరాలుగా స్వంత డబ్బులు పెట్టి పాఠశాలలో వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ పెట్టుబడి బిల్లులు వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నా వంటలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే వంట కార్మికుల సర్వీసు దృష్ట్యా వారిని తొలగించకుండా జిఓ విడుదల చేయాలన్నారు. అలాగే కనీస వేతనాలు, డ్రెస్ కోడ్, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదాలు జరిగినప్పుడు పరిహారాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కల్పించాలని కోరారు. ఇందులో భాగంగా గతంలో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. కానీ ఇప్పటికీ పరిష్కారం కాలేదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.సమస్యపరిష్కారం కాకపోతే సమ్మెకు వెళ్లాల్సి వస్తుందన్నారు.



## దైవ భక్తితో మానసిక ప్రశాంతత

### -ఎమ్మెల్యే బాలు నాయక్




**చింతపల్లి, జనవరి 2(నినాదం న్యూస్) :** భక్తితో మానసిక ప్రశాంతత లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.మండలంలోని వి టి. నగర్ లో ఉన్న శ్రీ సంతోషి మాత ఆలయ 12 వ వార్షికోత్సవ వేడుకల్లో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తి కల్గి ఉండాలని అన్నారు. శ్రీ సంతోషి మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,అంగిరేకుల గోవర్ధన్, అంగిరేకుల గోపాల్,మధ్యాల కృష్ణ,ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, జనవరి 2(నినాదం న్యూస్):** మండలంలోని వింజమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతం సంజీవ రెడ్డి మాతృ మూర్తి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం వింజమూర్ గ్రామంలో బుచ్చమ్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు.బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని రఘురాం రావు,కుంభం శ్రీశైలం,దండేటికార్ ప్రసాద్,దండేటికార్ మోహాన్,వాంకుడావత్ బాల్ సింగ్,రమావత్ బిచ్య నాయక్,చందర్ నాయక్,రమావత్ శంకర్ నాయక్,సిమర్ల కృష్ణ యాదవ్,నిమ్మ శంకరయ్య,ఆరెకంటి మురళి,ఆరెకంటి భార్గవ్,ఆరెకంటి కుమార్,కర్నాటి జంగయ్య,కర్నాటి గోపాల్,గజ్జ నీరంజన్,మిడిదొడ్డి యాదయ్య,మిడిదొడ్డి వెంకటయ్య,ఆరెకంటి నర్సింహ్మ,ఏర్పుల సంజీవ,ఎర్పుల సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా



చింతపల్లి, జనవరి 2(నినాదం న్యూస్) బి ఆర్ ఎస్.పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మండలం లోని దైర్యపురి తండాకు చెందిన రమావత్ కేశవులు బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రమావత్ కేశవులు రోడ్డు ప్రమాదంలో ఇటీ వల మృతి చెందారు.బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కేశవులు కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచిందని ఈ సంధర్భంగా మాజీ ఎంఎల్ఏ రవీంద్ర కుమార్ అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ లక్ష్మీ కి గురువారం ఆయన అందజేశారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, ఉజ్జని రఘురాం రావు,కుంభం శ్రీశైలం, యాదయ్య,గండేటి వెంకటయ్య,రమావత్ బిచ్య నాయక్,మాజీ సర్పంచ్ వాంకుడావత్ బాల్ సింగ్,వాంకుడావత్ చందర్ నాయక్,వాంకుడావత్ బిచ్యనాయక్, రమావత్ బిచ్య నాయక్,రమావత్ నాయక్ రాములు,సిమర్ల శ్రీను యాదవ్,దైర్యపురి తండ గ్రామ శాఖ అధ్యక్షులు మెగావత్ కళ్యాణ్ నాయక్,యస్.కే మహ్మద్,సభావత్ రమేష్,రమావత్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌కు మెట్రో సాధనలో మీ కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సన్మానించిన మెట్రో సాధన సమితి సభ్యులు



**కుత్బుల్లాపూర్, జనవరి2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మేడ్చల్ మెట్రో సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి మేడ్చల్ ప్రాంతానికి మెట్రో సాధనలో కీలకంగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర తెలంగాణ ప్రాంతానికి కీలకమైన కుత్బుల్లాపూర్ ప్రాంతం నుండి నిత్యం నగరానికి లక్షలాదిమంది ప్రయాణిస్తుంటారని, ప్రజల మనోభావాలను ప్రభుత్వానికి గుర్తుచేసి మెట్రో ను సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, నాయకులు కుంట సిద్ధిరాములు, మెట్రో సాధన సమితి కమిటీ సభ్యులు సంపత్ రెడ్డి, జార్జ్, మహేందర్ రెడ్డి, గోరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, పుప్పాల నాగరాజు, అనిల్ సామినేని, గిరిధర్, మోహన్ రెడ్డి, చిరంజీవి, సురేష్, భూపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేఎం ప్రతాప్‌ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు




**కుత్బుల్లాపూర్ జనవరి 2 (నినాదం న్యూస్) :** నూతన సంవత్సర సందర్భంగా, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వాటిలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ జలీల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా, మాద రమేష్, లక్ష్మణ్, ఉల్ఫీ వెంకటేష్, ఎల్లమొల్ల సుధాకర్ గౌడ్, జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఊరెడి మల్లికార్జున్,అంజి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రమ్య, 129 డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అమ్మాజీ, మాజీ వార్డ్ సభ్యురాలు సరస్వతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దేవ కరుణ, ఉండ్రు శాంత, శోభారాణి, కుత్బుల్లాపూర్ సర్కిల్ - 25 ఎస్.ఎఫ్.ఏలు. తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్పీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**మహేశ్వరం జనవరి2 (నినాదం న్యూస్) :** వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి (వీ ఆర్ పి ఎస్)2025 క్యాలెండర్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, లీగల్ సెల్ చైర్మెన్ పొన్నం అశోక్ కుమార్ గౌడ్ గురువారం బంజార హిల్స్ మినిస్టర్స్ క్వాటర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వీఆర్పీఎస్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశోక్ కుమార్ గౌడ్ ను వీఆర్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో వి ఆర్ పి ఎస్ మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి వల్లెపు శేఖర్, గ్రేటర్ హైద్రాబాద్ కన్వీనర్ హనుమంతు, గుంజి శ్రీను, యూత్ లీడర్ గండికోట భరత్, వల్లెపుశివ, వెంకటేష్, రకమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు రూ. 2 లక్షల 50 వేలు ఎల్ఓసీ చెక్కు అందజేత



**మహేశ్వరం, జనవరి2 (నినాదం న్యూస్) :** ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని పెద్ద వేములోని భావితండా కు చెందిన బాణావత్ జ్యోతి భర్త బాణావత్ వెంకటేష్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానాలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని పెద్ద వేములోని బావి తాండ మాజీ ఉప సర్పంచ్ స్వాతి గోపి నాయక్, ఇస్లావత్ బాబులాల్ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధితురాలికి వైద్య ఖర్చుల కోసం రూ 2.50 లక్షల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డి సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్లా శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, రాష్ట్ర గిరిజన నాయకులు హనుమ నాయక్, కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చ నాయక్, కాంగ్రెస్ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి. పాల్గొనడం జరిగింది.

## నాణ్యతతో అభివృద్ధి పనులు చేయాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి




**అల్వాల్, జనవరి 2( నినాదం న్యూస్) :** అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ నగర్ లో జరుగుతున్న పనులను పరివేక్షించారు. కాలనీవాసులకు అనుగుణంగా అంతర్గత రోడ్లు చేయాలని నాణ్యతలో ఇలాంటి లోకం లేకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. గీత స్కూల్ ప్రక్కన గల 665 గజాల పార్కు స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా అధికారులతో మాట్లాడి కబ్జా కాకుండా చూస్తానని కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు కాలనీవాసులు కార్పొరేటర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి ఈ ప్రశాంతి, ఏఈ అభిషేక్ రామారావు కాలనీవాసులు హరినాథ్ రావు, సునీల్, రఘురాం రెడ్డి ,సతీష్, రాజేశ్వర్ రెడ్డి ,వరలక్ష్మి, నాయకులు ప్రేమ్ కుమార్ యాదగిరి గౌడ్ సాజిత్ పాల్గొన్నారు.

## భీమా కోరేగావ్ సభలో పాల్గొన్న సూర్యనాయక్



**కొడంగల్ నినాదం :** మహారాష్ట్రలో జరిగిన భీమా కోరేగావ్ సభకు కొడంగల్ నియోజకవర్గం నుండి భాంసెప్ ప్రతినిధి గా లంబాడ హక్కుల పోరాటసమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సూర్యనాయక్ పాల్గొన్నారు. 1818లో మహారాష్ట్రలో జరిగిన పీష్వా బ్రాహ్మలు- మహర్ సైనికులకు మధ్యజరిగిన యుద్ధంలో మహర్ సైనికులు సాధించిన విజయం సందర్భంగా ప్రతియేటా జనవరి1న భీమా కోరేగావ్ ప్రాంతంలో విజయోత్సవ సభలు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈసందర్భంగా మహనీయులకు నివాళులర్పించినట్లు ఆయన తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య

- నూతన డిజిటల్ గదులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల జనవరి2 (నినాదం న్యూస్):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించే విధంగా ప్రభుత్వం అన్ని సదుపాయాలను కల్పిస్తుందని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం పులుమామిడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ గదులు ప్రొజెక్టర్గదులను చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, డిజిటల్ గదులను ప్రొజెక్టర్ గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్నారు. అనంతరం స్కూల్లో నిర్వహించిన సంస్కృతిక నృత్య కార్యక్రమాలను తిలకించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బెల్ట్, టై లను పంపిణీ చేసారు. విద్యార్థి సాధించే తమ లక్ష్యాలను నించుకొని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విజయ్ రాథోడ్



**మహేశ్వరం, జనవరి 2 (నినాదం న్యూస్) :** అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ గురువారం కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సార్ గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో గురువారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... 2025 సంవత్సరమంతా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ విజయ్ రాథోడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి.మాజీ ఉపసర్పంచ్ అంజన్ రెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ గౌడ్ .పిఏసీఎస్ డైరెక్టర్ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు జీవో 25 ప్రకారం 18 వేల వేతనం ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల జనవరి2 (నినాదం న్యూస్):** ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లకు 18 వేల వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్నటువంటి డ్రైవర్లకు కనీస వేతనం జీవో నెంబర్ 25 ప్రకారం 18019 రూపాయలు ఇవ్వాలని ఉన్న అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు వారి శ్రమను దోచుకుంటూ జీవో నెంబర్ కు విరుద్ధంగా అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు అలాగే ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కూడా అనేక విద్యాసంస్థలలో లేదు అని అన్నారు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కిష్టయ్య ప్రధాన కార్యదర్శి అజీమ్, కోశాధికారి శ్రీశైలం ఉపాధ్యక్షులు వెంకటయ్య అర్జున్, సురేష్, సహాయ కార్యదర్శిలు ప్రభాకర్ రెడ్డి, బాలస్వామి యూనియన్ మండల నాయకులు కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన

- కడ్తాల్‌లో విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం
- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు



**మహేశ్వరం, జనవరి2 (నినాదం న్యూస్) :** కడ్తాల్ మండలంలోని కడ్తాల్ గ్రామపంచాయతీలో గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్‌లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి, రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంఎల్సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయి చంద్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్త తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు ఈ వైద్య శిబిరంలో సుమారు 652 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంప శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, వగ్గు మహేష్, సురిగిమల్ల శేఖర్, తుడుం శ్రీశైలం, కొప్పు కృష్ణ, నర్సింహ్మా, రామచంద్రయ్య, సిద్దిగారి సురేష్, మార్చ శేఖర్, పాండు, జగదీష్, తిరుపతి, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**అల్వాల్, జనవరి2 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సర్కిల్ బీజేపీ నాయకులు మాట్లాడుతూ భారత దేశంన్ని రైస్ బౌల్ ఆఫ్ ఇండియా చేయాలని నిజమైన పేద రైతే రాజు గాచేయాలనే సంకల్పంతో భారత దేశంలోని పేద రైతులకు పెద్దన్నగా నిలుస్తున్న మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద రైతులకు పెట్టుబడి సాయంగా మన ప్రధాని 2019 సం ప్రారంభించిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం ద్వారా సంవత్సరానికి రూ"6000 ఇస్తూ రైతులకు అండగా నిలుస్తూ నేటి నుండి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం ద్వారా రూ"10000/"లను సంవత్సరానికి రెండు విడుతలు అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం ద్వారా ప్రస్తుతం ఇస్తున్న రూ:6000/ అదనంగా మరో రూ"4000 పెంచినందుకు సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వంపై రూ"65500 కోట్ల భారం అదనంగా పడుతున్నప్పటికీ దేశంలో పేద రైతు కుటుంబంలో వెలుగులు నింపపాలని ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నారన్నారు. అలాగే భారత దేశంలోని పేద రైతు పంటకు వాతావరణ మార్పులు వలన లేదా అకాల వర్షాల పాటు ఏదైనా ప్రకృతివిపత్తుల వలన పంట నష్టంకు వాటిల్లినపుడు పంటలను జియో ట్యాగింగ్ ద్వార కొత్తగా ఫౌండ్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ స్కీం ద్వారా నేరుగా రైతే అకౌంట్ విపత్తు నిధి అందించాలని రూ"850కోట్ల కేటాయించెందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రైతు పంట సాగు అవసరమైన యూరియా %డ ణూర్రా% ఎరువులపై మరింత తక్కువ ధరకే ఎరువలను అంచాలని రైతు మరింత తక్కువ పెట్టుబడి సాయంగా సబ్సిడీ పెంచనలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరో మరియు మరో 2కోట్ల పేద కుటుంబలకు ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రతిపదించన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి పేద రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ నేడు అల్వాల్ సర్కిల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది.

లిఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్, మూడు డివిజన్ల అధ్యక్షులు అజయ్ రెడ్డి,కార్తీక్ గౌడ్,రవి కిరణ్, సీనియర్ నాయకుడు శేఖర్,సంతోష్ గౌడ్,మాచర్ల శ్రీనివాస్,ఉదయ్ ప్రకాష్,బన్సల్ ,చింతల మాణిక్య రెడ్డి,మహిళా నాయకురాలు సుజాత,డివిజన్ నాయకులు తూప్రాన్ లక్ష్మణ్, కార్తీక్,చంద్రకాంత్, నాగి,రామ్ సింగ్ రవి శంకర్, రవి,రాజు, రాకేష్, భారత్, అజయ్, రాజు, ముఖేష్, చరణ్, పాటు తదితరులు పాల్గొన్నారు.


## కేటీఆర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు - యువ నాయకుడు శేఖర్



**చేవెళ్ల, జనవరి2 (నినాదం న్యూస్) :** నూతన సంవత్సర పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామ రావు ప్రగతి భవనంలో చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గొంగుపల్లి శేఖర్, కావలి శంకర్, కుమ్మరి సాయికుమార్,మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేస్తున్నాను. పార్టీ కోసం కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటాదని, ఈప్పుడు ఎన్నికలు జరిగిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ

- పీఎం కిసాన్ యోజన పథకం నిధుల పెంపు హర్షణీయం
- చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి అనంతరెడ్డి



**చేవెళ్ల. జనవరి2 (నినాదం న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పీఎం కిసాన్ సన్మానిధిని 6000 నుండి 10000 పెంపు, నూతన సంవత్సర కానుక గా ప్రకటించడం హర్షనీయమని చేవెళ్ల బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం న్యూస్ ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేదల ప్రజల పక్షపాతి అని రైతుల పక్షపాతి అని అన్నారు. దేశంలోని పేద ప్రజల కోసం రైతుల కోసం ఆలోచించేది భారతీయ జనతా పార్టీని అన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందించే 6000 రూపాయలను 10000 రూపాయలుగా గా పెంచుతూ హర్షనీయమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ, రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని, ఎలక్షన్ లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ ఏం మాత్రం చిత్తశుద్ధి ఉన్న రైతులకు ఇస్తానన్న 15000 రైతుబంధు ఇవ్వాలని, లేదంటే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని మండిపడ్డారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గాజులరామారం రావినారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయము నందు గురువారం శ్రీ విశ్వకర్మ సోదరుడు అనుపోజు సోమేశ్ గురుస్వామి ఆధ్వరంలో తన సన్నిధానం స్వాములతో కలిసి ఇరుముడి కార్యక్రమములో బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్ గురుస్వామి, అప్పారావు గురుస్వామి, ఈశ్వర స్వామి, రాంబాబు స్వామి, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, కాలనీ అధ్యక్షులు బి నారాయణ, విశ్వకర్మ అధ్యక్షులు సింహాద్రి జోగారావు, కాలనీ జనరల్ సెక్రెటరీ హనుమంత నాయక్, జాయింట్ సెక్రెటరీ చిన్న మురళి, స్వాములు మహిళలు బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు



**చేవెళ్ల, జనవరి2 (నినాదం న్యూస్):** గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా కుర్వ పాండు యాదవ్ గురువారం చించల్ పేట గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ డైరెక్టర్ పండు యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకముంచి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బాధ్యతను ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పెద్దల ఆశీర్వాదంతో మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపిశాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోలీస్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ సర్పంచ్ గణేష్, వెంకటేష్, రాజు, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులుఉన్నారు.

# బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనుక్షణం పోరాడాలి

- ఘనంగా బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం
- బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి సర్దార్ రవీందర్ సింగ్‌కు పూర్తి మద్దతు



**కరీంనగర్, జనవరి2 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాలోని తారక హెూటల్ లో బీసీ కుల సంఘాల అత్మీయ సమ్మేళనం బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మేయర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ హజరై మాట్లాడుతూ, బీసీ కులాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. సంవత్సరం గడిచినా కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని నెరవేర్చడంలో విఫలమైందని చెప్పారు. బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సూచించారు. చేతి వృత్తులపై ఆధారపడ్డ బీసీ కులాలకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ బిసి కుల సంఘాల ఐక్యవేదిక బిసిల సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తుందని జిల్లాలో ఉన్న బిసి కుల సంఘాలను కలుపుకుని రానున్న రోజులలో బిసి ల హక్కుల సాధన కోసం కృషి చేయడం జరుగుతుందని బిసి కులాలు ఐక్యంగా ఉద్యమాల చేయడం ద్వారానే మనం ఎంతో మనకు అంతా వాటాను సాధించుకోగలం అని వారు అన్నారు భవిష్యత్ లో బిసి కుల సంఘాలను కలుపుకుని ముందుకు పోయి త్వరలోనే బిసి కులాల ఐక్యవేదిక కార్యచరణ ప్రకటిస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల చంద్రశేఖర్ యాదవ్, కోదూరి పర్శరం గౌడ్, మెతుకు సత్యం, జక్కం సంపత్, కొలగాని నర్సయ్య ముదిరాజ్ కడారి ఐలయ్య, కలర్ సత్తన్న గౌడ్, తూల భాస్కర్ రావు, జక్కం నర్సయ్య, యాసీన్, భారతం సత్యనారాయణ, పూదరి రాజేశ్వరీ గౌడ్, గండ్ల చంద్రశేఖర్, కేంసారపు తిరుపతి, దాసరి అశోక్ లక్కిరెడ్డి లక్ష్మయ్య, మిరియాకర్ నారాయణ, అవుదుర్తి విజయ్ కుమార్, బిషన్ సింగ్, అకుల వివేక్ పటేల్, గొల్లపల్లి శ్రీనివాస్, జక్కిని సంజయ్, కొత్త అనీల్, పొన్నం అనీల్ గౌడ్, పొలవేణి సంపత్ యాదవ్, గాలి రవి యాదవ్, గర్శకుర్తి విద్య సాగర్, శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరి కృష్ణ



**కరీంనగర్, జనవరి2 (నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) పర్యటన ఉదయం మహాత్మా జ్యోతిబా పూలే గ్రౌండ్ సర్కస్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ తో ముఖాముఖి పట్టణం లోని పలు పాఠశాలల, కళాశాలల యాజమాన్యం స్టాఫ్ ను కలిసి వారికి ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకత ను ప్రస్తావిస్తూ , ఇట్టి విషయాలను గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం లో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది. సాయంత్రం కరీంనగర్ పట్టణం లోని వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను మర్యాద పూర్వకంగా కలిసి వారి మద్దతు కోరడమైనది. మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడి గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓట్ వేసి, వేయించి నన్ను ఆశీర్వదించ వలసిందిగా కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపల్స్,స్టాఫ్ మరియు పట్టణ ప్రముఖులు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు కట్టించాలి

- ఎన్‌టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ డిమాండ్



**జమ్మికుంట, జనవరి2 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టాలని ఎన్టిఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలో విలేకరుల సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయిన ఇప్పటివరకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోవడం ప్రభుత్వం వైఫల్యం అని , కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటూ వారి జీవితాలను తుంగలో తొక్కుతూ రేపటి తరానికి విద్యార్థులకు విద్యను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దానికి నిదర్శనమే ఈ సంవత్సరకాలంలో విద్యారంగా సమస్యల పైన గాని పెండింగ్ లో ఉన్న అద్దె భవనాల బకాయిల చెల్లింపుల గురించి గానీ నూతన భవన నిర్మాణాల గురించి గానీ అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం కారణమని కొని ఆడారు. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల గాని విద్యారంగం పైన గాని చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సొంత భవనాలను నిర్మించి రేపటి తరానికి విద్య రంగాన్ని గొప్ప స్థాయిలో చూపించాలని హెచ్చరించారు. ఇకనైనా సొంత భవనాల నిర్మాణం చేపట్టకపోతే రాష్ట్ర స్థాయిలో కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

### పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేటలో జిల్లావ్యవసాయ అధికారి జొన్నలవాడి భాగ్యలక్ష్మి పంటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు. వరిలో సమగ్ర ఎరువుల వాడకం లో కాంప్లెక్స్ ఎరువులు అయిన 20:20:0:13 లాంటి ఎరువులను వాడకూడదని దీనిలో 13శాతం గంధకం వలన పంటపై సల్ఫైడ్ ఇంజురీ ప్రభావంతో దెబ్బతినడం జరుగుతుందని, రైతులు అధిక ధర వుందని పొటాష్ నీ వాడడం తగ్గించారని నాటు వేసిన 30 రోజులు లోపు పొటాష్ వేయాలని తెలియజేశారు. ఒకే వరి పంట పండించే పొలాల్లో రైతులు ప్రతి యాసంగిలో జింక్ సల్ఫేట్ ని ఎకరాకి 20 కిలోలు ప్రధాన మడిలో ఆఖరి దమ్ములో తప్పక వేయాలన్నారు. నాటువేసే ముందు నారు ఆకు కొనలు కత్తిరించి నాటలన్నారు. పంటల నమోదు ప్రక్రియలో ఏఈఓ లు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా వివరములు తెలియజేయాలన్నారు. దీని ఆధారంగానే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూంరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి పొద్దుటూరి సతీష్, రైతులు మూల చంద్రశేకర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలుకు కృషి

- జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తా
- పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో ఉన్న పట్ట బద్రులను కలిసి మద్దతు కోరిన ఏంఎల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఈ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రులతో మాట్లాడుతూ. ప్రైవేట్ పాఠశాలలకు సంరక్షణ చట్టం అవసరం ఉందని దీనికోసం 2018 లోనే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రైవేట్ బిల్లు పెట్టించామని తదనంతరం వచ్చిన గవర్నమెంట్ దానిని పట్టించుకోక మరుగున పడేసిందని ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే తిరిగి ప్రైవేటు బిల్లు కై కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనములుకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నా,ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. 22 సంవత్సరాలుగా ప్రజా సమస్యల కొరకు ప్రజాసేవకై పని చేస్తున్నానని, తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే నాయకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అన్నారు.. ఈ కార్యక్రమంలో తదితరులు కరీంనగర్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్ వివిధ పాఠశాల కరస్పాండెంట్లు పండుగ రమేష్, అనంతుల శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వైకుంఠ దామానికి మహర్దశ..

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని వైకుంఠ దామానికి మహర్దశ వచ్చింది. పట్టణంలో గల వైకుంఠధామానికి రూ50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను గురువారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి సిసి రోడ్లు,డ్రైనేజీలు, మురికి కాలువలు,శ్మశానవాటికలు అన్ని రకాలుగా అభివృద్ధి పనులు చేశామని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రతి వార్డులో తమ కౌన్సిలర్లు అందరూ నాడు- నేడు అనే విధంగా ప్రతి ఒక్కరూ తమ వార్డుల అభివృద్ధికి ఎంతగానో కృషీ చేశారని అన్నారు. అనాథ శవాలు గాని,సొంత ఇల్లు లేని వారు గాని, వారి కార్యక్రమాలు పూర్తి అయ్యే వరకు ఇక్కడే అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. అదే విధంగా ప్రైవేటుపరమైన ఈ యొక్క స్మశాన వాటికను మున్సిపల్ వారికి అప్పగించిన డాక్టర్ రాజేశ్వరయ్య, చందా విశ్వనాథం ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ ,స్థానిక కౌన్సిలర్ భోగం సుగుణ, కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, గాజుల భాస్కర్,దిడ్డి రాము, బీఆర్ఎస్ నాయకులు బచ్చు శివ శంకర్ భోగం వెంకటేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టీఓ కార్యాలయంలో టాప్రా క్యాలెండర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, జనవరి 2 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జమ్మికుంట(ఎస్ టి ఓ) శాఖ ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంట పట్టణంలోని స్థానిక ఎస్ టి ఓ కార్యాలయంలో సూపరిండెంట్ కూతాడి ప్రభాకర్ టాప్ర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి పాల్గొని మాట్లాడుతూ టాప్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ సింగరేణి కార్మికుల కొరకు పోరాటం చేస్తున్నటువంటి ఏకైక సంస్థ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్పీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తాను మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడం సరియైన విధానం కాదని వెంటనే అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఆర్టీసీ సింగరేణి కార్మికులకు కనీస పెన్షన్ 15 వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య గౌరవాధ్యక్షులు శీలం మల్లేశం హుజురాబాద్ శాఖ ట్రెజరరీ మండల వీరస్వామి నాయకులు మారేపల్లి మొగిలయ్య ముక్క ఐలయ్య మ్యాకమల్ల సుధాకర్ శీలం సారా భద్రస్వామి ఎండి హసన్ శీలం దేవదాసు ఖాజా మొయినుద్దీన్ బొల్లి సమ్మయ్య కదారి విజయలక్ష్మి ఎం శ్రీధర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- నిరుపేదలకు అన్నదానం చేసిన సాయిని శ్రవణ్ కుమార్






**జమ్మికుంట, జనవరి 2 (నినాదం న్యూస్) :** వృత్తిరీత్యా ఎంతోమంది పోలీస్ అధికారులు వస్తూ పోతూ ఉంటారు కానీ కొంతమంది మాత్రమే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు అలాంటి వారిలో ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి హుజరాబాద్ నియోజకవర్గంలో ప్రజలు మర్చిపోలేని అధికారిగా గుర్తింపు తెచ్చుకున్నారు. గురువారం పింగిలి ప్రశాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన అభిమానులు నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా ప్రశాంత్ రెడ్డి వీరాభిమాని సాయిని శ్రవణ్ కుమార్ ప్రశాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారు 100 మంది నిరుపేదలకు కమ్మని భోజనాన్ని అందించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఇంకొంత మంది అభిమానులు ప్రశాంత్ రెడ్డి ఫ్లెక్సీలను పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసుకొని ప్రశాంత్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సాయిని శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, వృత్తిరీత్యా జమ్మికుంటలో సీఐగా పనిచేసిన పింగళి ప్రశాంత్ రెడ్డి మానవత్వంతో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని ఒక అధికారిగా తన బాధ్యతలను నిర్వహిస్తూనే మానవత్వం ఉన్న మనిషిగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు బాగా నచ్చిందని అప్పటినుండి ప్రశాంత్ రెడ్డి సార్ పై అభిమానం పెరిగిందని భవిష్యత్తులో కూడా ఏసిపి ప్రశాంత్ రెడ్డి ప్రజా సేవ చేయడానికి ప్రజల్లోకి రావాలని అతి తన ఆకాంక్ష అని తెలిపారు. ప్రశాంత్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని శ్రవణ్ కుమార్ తెలిపారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్) :** రానున్న పట్టవద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని కరీంనగర్ – అదిలాబాద్ –నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. గురువారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తాననిఅన్నారు.. పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్థంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు. తనను భారీ మెజారిటీతో గెలిపించాలనికోరారు . ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలానిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు. నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగాకృషి చేస్తానని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ క్లాస్ ద్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని.. ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .రానున్న రోజుల్లో గ్రంథాలయాల్లో,బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు.. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి
- ప్రభుత్వ నిబంధనలు పాటించాలి
- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు



**జమ్మికుంట, జనవరి2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను (రిషిక పిల్లల హాస్పిటల్, వనిత స్కిన్ క్లినిక్) ను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను ఫార్మసీ రూములను తనిఖీ చేయడం, ఆసుపత్రుల్లో అందుతున్న సేవలు గురించి ఆరా తీయడం పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని వారికి సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించడం జరిగింది. అలాగే ధర్మారం పల్లె దవాఖానను తనిఖీ చేయడంతో పాటు ధర్మారంలో జరుగుతున్న వందరోజుల టీబీ నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగింది టిబి నిక్షయ్ శివిర్ కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించడంతోపాటు సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ విజయ్ కుమార్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ, టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి,ల్యాబ్ సూపర్వైజర్ చదువు కిరణ్, ఏఎన్ఎం కవిత తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ డయాగ్నోస్టిక్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలి

- యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలి
- ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్



**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణంలో కృష్ణ ఇమేజింగ్ అండ్ డయాగ్నోస్టిక్ పై చర్య తీసుకోండి. డయాగ్నోస్టిక్ లో జరిగే అక్రమాలపై విచారణ చేపట్టాలి. ఎస్.రవి అనే వ్యక్తికి తప్పుడు టెస్టులు ఇచ్చినందుకు కృష్ణ డయాగ్నోస్టిక్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. బాధితుడు రవికి న్యాయం చేయాలని. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్. జిల్లా వైద్యాధికారికి పిర్యాదు చేసారు. కరీంనగర్ పట్టణంలో అనుమతులు లేకుండా కరీంనగర్ పట్టణంలో చాలా డయాగ్నోస్టిక్ లు నడిపిస్తున్నారని విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పిర్యాదులో తెలిపారు. కృష్ణ డయాగ్నోస్టిక్ లో అనేక అక్రమాలు జరుగుతున్నాయిని కుతాడి శివరాజ్ పిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే కృష్ణ డయాగ్నోస్టిక్ ను మూసి వేయించాలని. యజమానుపై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజలకు తప్పుడు రిపోర్ట్ లు ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కృష్ణ డయాగ్నోస్టిక్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి జైల్లో పెట్టాలని ఆర్. పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసివారు. పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్. మహిళ సంఘం జిల్లా నాయకురాలు గంగా తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఐక్యతను పెంపొందించడమే
# లక్ష్యంగా పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు

- మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్




**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్) :** యువతలో ఐక్యతను పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికితీసేందుకు పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు జనవరి 10, 11, 12 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ తెలిపారు. నగరంలోని తన మీసేవ కార్యాలయంలో, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్, మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులతో కలిసి టోర్నమెంట్ పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా హరిశంకర్ మాట్లాడుతూ,క్రీడలు యువతకు ఒక అద్భుతమైన వేదిక. ఈ పోటీలు కేవలం క్రీడాపరమైన ప్రతిభను మాత్రమే కాకుండా యువతలో ఐక్యత, సహకారం, లక్ష్యసాధన వంటి విలువలను కూడా పెంపొందిస్తాయి. పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు మున్నూరు కాపు యువతకు స్ఫూర్తినిచ్చే ఘట్టంగా నిలుస్తాయి అన్నారు. ఈ క్రికెట్ పోటీలు యువతలో కొత్త ఆశయాలకు నాంది పలుకుతాయనీ, యువకుల ఉత్సాహానికి ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు . మున్నూరు కాపు యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ,మున్నూరు కాపు యువతలో ఐక్యతను ప్రోత్సహించడం, వారి ప్రతిభను వెలికితీయడం, అలాగే క్రీడాభివృద్ధికి మద్దతు ఇవ్వడమే ఈ టోర్నమెంట్ ముఖ్య లక్ష్యం. విజేతలకు ప్రత్యేకంగా నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శులు సూదుల వెంకటరమణ పటేల్, సహాయ కార్యదర్శి రాచమల్ల సుగుణాకర్ పటేల్, సత్తినేని శ్రీనివాస్, బొల్లం లింగమూర్తి, ముప్పిడి సునీల్, ఆవుల శ్రీనివాస్, పెంట అజయ్, మారుతి పటేల్, గుమ్మడి శ్రీనివాస్, కొట్టే మల్లేశం, జెల్లోజు శ్రీనివాస్ కుల సంఘ సభ్యులు యూత్ ఫోర్స్ కోర్ కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ పటేల్ , పాల్గొన్నారు.



# క్షణాల్లో తలనొప్పి తగ్గాలంటే

**తలనొప్పిగా ఉంది అనే మాట మనం చాలా కామన్‌గా వింటాం. ఈ సమస్య రాగానే కొంతమంది తగ్గాలని ట్యాబ్లెట్స్ వేసుకుం టారు. అయితే, అలా కాకుండా తలనొప్పిని సహజంగానే తగ్గిం చేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుని తలనొప్పిని దూరం చేసుకోండి.**





**కారణాలు...**నిజానికీ తలనొప్పి రావడానికి చాలా కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, సరిలేని ఆహారం, ఎక్కువగా ఆల్కహాల్ తీసుకోవడం, కళ్ళు అదే పనిగా చూడడం, హైబీపీ, మైగ్రేన్స్, సైనస్, జలుబు, ధూమపానం, కాలుష్యం.. ఇవన్నీ కూడా తలనొప్పికి కారణాలే. అయితే, ఈ తలనొప్పిని తగ్గించేందుకు కొన్ని సహజ మార్గాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.

**నీరు తాగడం...** డీహైడ్రేషన్ వల్ల కూడా తలనొప్పిగా ఉంటుంది. కాబట్టి, ఆ సమస్యని తగ్గించేందుకు నీటిని తాగండి. వీటితతో పాటు హెర్బల్ డ్రింక్స్ తాగొచ్చు. అల్లం టీ, లెమన్ టీల వంటివి రక్తనాళాల వాపుని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. వికారాన్ని తగ్గిస్తాయి.

**నమలొద్దు...** కొంతమంది చూయింగ్ గమ్‌ని అదేపనిగా నములు తుంటారు. దీని వల్ల దవడ ప్రాంతం, బుగ్గల లోపలం భాగంలో నొప్పి ఉంటుంది. దీంతో తలనొప్పి తగ్గుతుంది. మెత్తని ఆహారాలు తినడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**మసాజ్...** మనం జుట్టుని టైట్‌గా జడవేసిన తలనొప్పి వస్తుంది. కాబట్టి, జడని లూజ్‌గా వేసుకుని తలపై మెల్లిగా మసాజ్ చేయండి. దీని వల్ల చాలా వరకూ రిలాక్స్ అవుతారు. తలనొప్పి తగ్గుతుంది. నుదురు, మెడపై మెల్లిగా మసాజ్ చేస్తే ఒత్తిడితో వచ్చే టెన్షన్ తలనొప్పి తగ్గుతుంది. ఎసెన్షియల్ ఆయిల్‌తో కనుబొ మ్మలు, నుదుటిపై మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరుగుతుంది. పుదీనా, తులసి, లావెండర్ నూనెలు కూడా వీటికి హెల్ప్ చేస్తాయి.

**రెస్ట్ తీసుకోవడం...** తలనొప్పిగా ఉన్నప్పుడు కాసేపు ఈ పని చేయకుండా రెస్ట్ తీసుకోండి. వీలైతే ఓ చీకటి గదిలో 1, 2 గంటలు పడుకోవడం, మొబైల్స్, గ్యాడ్జెట్స్ వాడకాన్ని తగ్గించడం, రెస్ట్ తీసుకోవడం వల్ల తలనొప్పి తగ్గుతుంది.

**కోల్డ్ ప్యాక్...** కొన్ని సార్లు అధిక వేడి కారణంగా కూడా తలనొప్పి పెరుగుతుంది. కాబట్టి, నుదుటిపై కోల్డ్ ప్యాక్‌ని అప్లై చేయండి. ఐస్ ప్యాక్స్‌ని మెత్తని గుడ్డలో పెట్టి నుదుటిపై అప్లై చేయండి. 15 నిమిషాల వరకూ ఇలానే చేస్తే తలనొప్పి తగ్గుతుంది. దీని వల్ల తలతిరగడం, మాట్లాడడంలో ఇబ్బంది, వంటి లక్షణాలు కూడా తగ్గుతాయి.

## రోజూ ఉదయాన్నే కాఫీ

# తాగుతున్నారా

**చాలా మందికి ఉదయం లేవగానే వేడివేడిగా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. పొరపాటున ఒక్కరోజు ఏదైనా కారణంవల్ల కాఫీ తాగలేక పోయారంటే ఏదో కోల్పోయామన్న భావనలో ఉంటారు. కానీ ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఖాళీ కడుపుతో కాఫీ తాగేవాళ్లు భవిష్యత్తులో అనేక ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. నిపుణులు వెల్లడించిన ప్రకారం ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..**



**దుష్ప్రభావాలు...** ఉదయం లేవగానే కాఫీ తాగడంవల్ల కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ పెరుగుతుంది. అదేవిధంగా కార్టిసాల్ స్థాయిలు పెరగడానికి కారణమవుతుంది. ఇది మానసిక ఒత్తిడిని పెంచుతుంది. ఆందోళన, భయం పెరుగుతాయి. అంతేగాక రోజూ ఉదయాన్నే కాఫీ తాగే అలవాటు రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది. విశ్రాంతిని, ఏకాగ్రతను దెబ్బ తీస్తుంది.. కాఫీలో టానిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఐరన్, కాల్షియం సహా కొన్ని పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల శరీరం త్వరగా రోగాలబారిన పడుతుంది. కెఫీన్, యాసిడ్ స్థాయిల కలయిక కడుపుని చికాకు పెడుతుంది. దాంతో కడుపులో నొప్పి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్‌కు కారణమవుతుంది. అలాగే ఖాళీ కడుపుతో కాఫీని తీసుకుంటే అందులోని కెఫిన్ రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏదైనా తిన్న తర్వాత కాఫీని తాగితే మాత్రం పెద్దగా ప్రమాదమేమీ ఉండదని పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో తాగినప్పుడు మాత్రమే కాఫీ ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

## వర్షాకాలంలో ఈ కూరగాయలతో

# ఆరోగ్యానికి మేలు



వర్షాకాలం చిరుగాలులు, వర్షాలతో ఆహ్లాదం పంచినా ఇన్ఫెక్షన్లు, వైరస్‌ల ముప్పు ఈ సీజన్‌లో పొంచిఉంటుంది. వాతావరణ పరిస్థితులు మారడంతో జీర్ణ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివీ తలెత్తుతుంటాయి. నిర్దిష్ట కూరగాయలను తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషక విలువలతో కూడిన కూరగాయలను నిత్యం తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో తలెత్తే అనారోగ్యాల ముప్పును నివారించవచ్చు. ఇక వర్షాకాలంలో కాకర కాయ శరీరానికి ఎంతో మంచిది. కాకర ఇమ్యూనిటీని బలోపేతం చేయడంతో పాటు కాలేయం శుభ్రపరిచి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇక ఈ సీజన్‌లో సొరకాయ కూడా ఎంతో మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. సులభంగా జీర్ణం కావడంతో పాటు జీర్ణ సమస్యలు దరిచేరకుండా ఉంచడంతో పాటు ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. మరోవైపు సొరకాయ తరచూ తీసుకోవడంతో మలబద్ధకం నివారించి అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలు దరిచేరవు. ఇక వర్షాకాలంలో తీసుకోవాల్సిన కూరగాయలను పరిశీలిస్తే..

కాకరకాయ, సొరకాయ, బీరకాయ, పాలకూర, మెంతికూర, మునగ, క్యారట్, బీట్రూట్, గుమ్మడి కాయ, బెండకాయ

## అవని

# అందానికి ఆజ్యం

*భారతీయుల ఆహారంలో నెయ్యికి ఉన్న ప్రాధాన్యం తెలిసిందే. ఆరాధనలోనూ నెయ్యికి అగ్రాసనమే. ఆజ్యం, ఘృతం దీనికి పర్యాయపదాలు. మనం ఇష్టంగా ఆరగించే నెయ్యిలో ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఈ కారణంగానే దీన్ని వందల ఏండ్లుగా భారతీయ సంప్రదాయ సౌందర్య సాధనాల్లో విరివిగా ఉపయోగిస్తున్నారు. ఆజ్యం అందం పెరగడానికీ ఉపకరిస్తుందన్నమాట!*



మాయిశ్చరైజర్‌గా... నెయ్యి చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుంది. ఇందులో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు పొడిబారిన చర్మానికి పోషణనిస్తాయి. తేమనిస్తాయి. కొంచెం నెయ్యి తీసుకుని ముఖానికి, శరీరానికి సున్నితంగా మర్దనా చేస్తే సరి. పొడిబారిన చర్మం మళ్లీ హైడ్రేట్ అయిపోతుంది.

**పెదవులకు పూతగా...** మృదువైన పెదవుల కోసం నెయ్యిని పల్చటి పొరలా పూసుకోవాలి. ఇలా చేస్తే పొలుసులు బారిన పెదవులకు హైడ్రేషన్ లభించి తేమతో ఉంటాయి.

**హెయిర్ కండిషనర్....** నెయ్యిని కొద్ది పరిమాణంలో తీసుకోవాలి. దాన్ని గోరువెచ్చగా వేడిచేయాలి. మాడు, వెంట్రుకలకు పట్టించి ఓ గంటపాటు ఉండనివ్వాలి. తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కురులకు, మాడుకు మంచి పోషణ లభిస్తుంది. వెంట్రుకలు మృదువుగా, మెరుస్తూ ఉంటాయి.

**వయసు పెరుగుదలకు అడ్డుకట్ట...** నెయ్యిలోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య ఛాయలతో పోరాడతాయి. నెయ్యిని పూసుకొంటే ముఖం మీద ముడతలు, గీతలు తగ్గిపోతాయి.

**కంటికింద వలయాలు...** కండ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలు, చర్మం సాగుదలను అరికట్టాలంటే కొద్ది మొత్తంలో నెయ్యిని పడుకునే ముందు కండ్ల కింద రుద్దుకోవాలి.

**చర్మం పైపొరకు రక్షణగా..** చర్మం పైపొర సంరక్షణలో, దాన్ని మృదువుగా ఉంచడంలోనూ నెయ్యి సహకరిస్తుంది.

**పాదాలకు మలాం....** పొడిబారిన, పగుళ్లిచ్చిన మడమలకు పడుకునే ముందు నెయ్యి రాసుకోవాలి. తర్వాత సాక్స్ వేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచాలి. దీంతో మొండి చర్మం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**మేకప్ రిమూవర్...** మేకప్ తొలగించుకోవడానికి నెయ్యి సహజమైన రిమూవర్‌గా పనికివస్తుంది. ముఖానికి నెయ్యిని అప్లై చేసి మేకప్ పోయేవరకు సున్నితంగా మర్దనా చేయాలి. తర్వాత గోరువెచ్చటి తడిగుడ్డతో తుడుచుకోవాలి. దీంతో చర్మం శుభ్రపడుతుంది. మాయిశ్చరైజ్ కూడా అవుతుంది.




# NINADAM MARKET

## వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్‌పై ధర తగ్గింపు..




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ గతేడాది ఏప్రిల్‌లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 6 జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్‌తో వచ్చిందీ ఫోన్. 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీ డిస్ ప్లే ఉంటాయి. దీని లాంచింగ్ ధరపై రూ.1000 తగ్గిస్తున్నట్లు గురువారం వివో తెలిపింది. దీని ప్రకారం వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.12,499, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,499లకు లభిస్తాయి. క్రిమ్సాన్ బ్లిస్, సెలెస్టియల్ గ్రీన్, సఫైర్ బ్లూ రంగుల్లో అందుబాటులో ఉన్నాయి. వివో ఇండియా ఈ–స్టోర్, ఫ్లిప్‌కార్ట్, రిటైల్ స్టోర్లలో వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ కొనుగోలు చేయొచ్చు. సెలెక్టెడ్ క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డుపై ఫ్లిప్ కార్ట్ ద్వారా కొనుగోలు చేస్తే రూ.1500 డిస్కౌంట్ లభిస్తుంది. రూ.4,167 నుంచి నో–కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ప్రారంభం అవుతుంది. వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీ (1080ఐ2408 పిక్సెల్స్) ఎల్‌సీడీ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. 4ఎన్ఎం బేస్డ్ స్నాప్ డ్రాగన్ 6 జెన్ 1 ప్రాసెసర్ తో పని చేస్తుంది. వర్చువల్ గా 8 జీబీ వరకూ ర్యామ్, మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో ఒక టీగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2–మెగా పిక్సెల్ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 1.8 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ తో వచ్చింది.

## త్వరలో భారత్ మార్కెట్లోకి

# హ్యుండాయ్ క్రెటా ఈవీ..

### సింగిల్ చార్జింగ్‌తో 473 కి.మీ ప్రయాణం..!




దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా త్వరలో తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ క్రెటా ఈవీ కారును ఆవిష్కరించనున్నది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో–2025లో దీన్ని ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయి. హ్యుండాయ్ నుంచి భారత్ మార్కెట్లోకి వస్తున్న మూడో ఎలక్ట్రిక్ వెహికల్ ఇది. మార్కెట్ నుంచి ఉపసంహరించిన కోనా ఎలక్ట్రిక్ స్థానంలో క్రెటా ఈవీ వస్తోంది. మార్కెట్లో ఇప్పటికే ఉన్న ఐయానిక్ 5 తోపాటు టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ కార్లకు హ్యుండాయ్ క్రెటా ఈవీ గట్టి సవాల్ విసురుతుందని భావిస్తున్నారు. హ్యుండాయ్ క్రెటా – 2024 మాదిరిగానే హ్యుండాయ్ క్రెటా ఎలక్ట్రిక్ వస్తోంది. ఎలక్ట్రిక్ వర్షన్ కారు కోసం కొన్ని కీలక మార్పులు చేశారు. ఫ్రంట్‌లో బ్లాంక్డ్ ఔట్ గ్రిల్లె విత్ ఏ సెంటర్ మౌంటెడ్ చార్జింగ్ పోర్ట్, రేర్‌లో రీడిజైన్డ్ బంపర్, టెయిల్ లైట్స్, న్యూ 17– అంగుళాల ఏరో అల్లాయ్ వీల్స్ ఉంటాయని భావిస్తున్నారు. క్యాబిన్‌లో ఇన్ఫోటైన్ మెంట్ అండ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ కోసం డ్యుయల్ స్క్రీన్ సెటప్, ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) కౌంటర్ పార్ట్, ఐయానిక్ 5 లో మాదిరిగా న్యూ స్టీరింగ్ వీల్ డిజైన్, లెథరెట్టే డాష్ బోర్డ్, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీ, ఎలక్ట్రిక్ పనోరమిక్ సన్ రూఫ్, సేఫ్టీ కోసం లెవల్ 2 అడాస్ ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ క్రెటా ఈవీ రెండు బ్యాటరీ ప్యాక్ లతో వస్తున్నది. 51.4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ గల ఇంజిన్ సింగిల్ చార్జింగ్ చేస్తే 473 కి.మీ, 42 కిలోవాట్ల బ్యాటరీ చార్జింగ్ చేస్తే 390 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. డీసీ ఫాస్ట్ చార్జింగ్ సాయంతో కేవలం 58 నిమిషాల్లో 10–80 శాతం చార్జింగ్ అవుతుంది. 11కిలోవాట్ల స్మార్ట్ కనెక్టెడ్ వాల్ బాక్స్ చార్జర్ సాయంతో చార్జింగ్‌కు నాలుగు గంటల సమయం పడుతుంది. 7.9 సెకన్లలో గంటకు 100 కి.మీ దూరం దూసుకెళ్తుంది. ఎకో, నార్మల్ స్పోర్ట్స్ డ్రైవింగ్ మోడ్‌ల్లో క్రెటా ఈవీ లభిస్తుంది. హ్యుండాయ్ క్రెటా ఈవీ కారు ధర రూ.20–30 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎంజీ జడ్ఎస్ ఈవీ, టాటా కర్వ్ ఈవీ, మారుతి సుజుకి ఈ–విటారా, బీవైడీ అట్టో3 మోడల్ కార్లకు గట్టి పోటీనిస్తుంది.

# బంగారం ధర పైపైకే

## రెండో రోజూ దూకుడే..



జ్యువెల్లర్లు, రిటైల్ వ్యాపారుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో దేశీయ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.330 వృద్ధి చెంది రూ.79, 720లకు చేరుకుంది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,390 వద్ద స్థిర పడింది. గురువారం కిలో వెండి ధర రూ.130 పెరిగి రూ.90,630లకు చేరుకున్నది. బుధవారం కిలో వెండి ధర రూ.90,500 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.330 పెరిగి రూ.79,170 వద్ద నిలిచింది. బుధవారం ఇది రూ.78,840 వద్ద నిలిచింది. మరోవైపు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం ఫిబ్రవరి డెలివరీ ధర రూ.205 పెరిగి రూ.77,098లకు చేరుకుంది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.859 వృద్ధితో రూ.88,437 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్'లో ఔన్స్ బంగారం ధర 8.50 డాలర్ల వృద్ధితో 2,649.50 డాలర్లకు పెరిగింది. సిల్వర్ కామెక్స్'లో ఔన్స్ వెండి ధర 1.62 శాతం వృద్ధితో 29.72 డాలర్ల వద్ద స్థిర పడింది. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ మీద రూపాయి మారకం విలువ బలహీన పడటం వల్లే దేశీయ మార్కెట్లో బంగారం ధరలు పెరుగుతున్నాయి. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే బంగారం ధర మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. వచ్చే ఐదారు నెలల్లో ఔన్స్ బంగారం 3000 డాలర్లు.. దేశీయంగా తులం బంగారం రూ.85 వేలు, ఔన్స్ వెండి 38 డాలర్లు.. కిలో వెండి రూ.1.15 లక్షలు పలుకుతుందని ఆగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనీషా చైనానీ చెప్పారు.

## జామ్ నగర్ అంటే ఇంక పెండ్లిండ్లకే కాదు

రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని జామ్ నగర్ రిఫైనరీని అడ్వాన్స్‌డ్ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా రూపుదిద్దుతామని తెలిపారు. 'రిలయన్స్ కుటుంబ రత్నం'గా పేరొందిన జామ్ నగర్‌ను ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ ఏర్పాటై 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సోదరి ఈషా అంబానీ, సోదరుడు అనంత్ అంబానీలతో కలిసి జామ్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకాశ్ అంబానీ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును 24 నెలల్లో పూర్తి చేస్తామని ప్రతీన బూనారు. రిలయన్స్ వృద్ధికి సమిష్టి విజన్ ఉందని ప్రకటించారు. ఇందుకోసం జామ్‌నగర్‌లో భవన నిర్మాణం కూడా ప్రారంభమైంది. 24 నెలల్లోనే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు. ఈషా అంబానీ, అనంత్ అంబానీలతోపాటు తాను రిలయన్స్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నాం అని చెప్పారు. రిలయన్స్ వృద్ధికి తాము నిబద్ధతతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. ఎల్లవేళలా జామ్ నగర్ రిలయన్స్ కు రత్నం వంటిదన్నారు. ఇది తమ తల్లిదండ్రులతోపాటు యావత్ రిలయన్స్ కుటుంబం నిబద్ధత అని చెప్పారు. ఐటీ రంగ ప్రపంచంలో జామ్ నగర్‌ను గ్లోబల్ లీడర్‌గా తీర్చి దిద్దుతామని తెలిపారు. 1999 డిసెంబర్ 28న రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ స్థాపించారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనింగ్ హబ్‌గా ఎదిగింది.

## స్టాక్ మార్కెట్‌లో లాభాల జోరు.. 1,436 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో దూసుకుపోతున్నాయి. నూతన సంవత్సరంలో వరుసగా రెండోరోజు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. వచ్చే వారం కంపెనీలు త్రైమాసిక ఫలితాలు వెల్లడించనున్న నేపథ్యంలో ఆటో, ఐటీ, ఫైనాన్స్ సెక్టార్‌లోని షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. ఉదయం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 78,657.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 78,542.37 కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 80,032.87 పాయింట్ల మార్క్‌ని అధిగమించింది. చివరకు 1,436.30 పాయింట్ల లాభంతో 79,943.71 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ సైతం 445.75 పాయింట్లు పెరిగి.. 24,188.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2312 షేర్లు పెరగ్గా.. 1,496 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఐషర్ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బ్రిటానియా ఇండస్ట్రీస్, సన్ ఫార్మా నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం చొప్పున పెరిగాయి. అన్నిరంగాల సూచీలు ఆటో ఇండెక్స్ 3.5శాతం, ఐటీ ఇండెక్స్ 2శాతం పెరిగాయి. ఇక మరో వైపు అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు తగ్గి.. 85.75 పడిపోయింది.

## గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ చైర్మన్



**మంథని టౌన్ జనవరి 02 (నినాదం న్యూస్ ) :** మంథని పట్టణంలోని గ్రంథాలయాన్ని పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ గురువారం సంద ర్శించారు. ముందుగా ఇక్కడి సిబ్బందితో గ్రంథాలయంలోని సౌకర్యాలు, పుస్తకాల గురించి అడిగితెలుసుకున్నారు.రాబోవు కాలంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈగ్రంథాలయంలో నీటిబోరు , పాఠకులకు టాయిలెట్స్, లైబ్రరీని డిజిటలైజేషన్ చేయడానికి కృషిచేస్తానని చెప్పారు.ఈసందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ ని గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ గీత ప్రచార సమితి కార్యదర్శి మేడగోని రాజమౌళి గౌడ్, చైర్మన్ కి భవద్గీతను అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రమణ కుమార్ రెడ్డి , మంథని గ్రంథాలయ అధికారి మురళి, పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ అధికారులు, పాఠకులు పాల్గొన్నారు.

## హాస్టల్ పిల్లల కోసం దుప్పట్లు అందజేత

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి,జనవరి-02(నినాదం న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే పిల్లల కోసం 35 దుప్పట్లను పంచాయతీ శాఖ అందించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కు జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా పదివేల రూపాయల విలువచేసే 35 దుప్పట్లను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో డివిజనల్ పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారుల బృందం హాస్టల్స్ లో చదివే పిల్లలకు అందించాలని కోరుతూ కలెక్టర్ కు అందజేశారు. నూతన సంవత్సరంలో పంచాయతీ శాఖ మరింత ఉత్సాహవంతంగా పనిచేస్తూ గ్రామాలను అభివృద్ధి దిశలో నడిపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు వేణుగోపాల్, సతీష్,మండల పంచాయతీ అధికారులు సుదర్శన్, సమ్మిరెడ్డి ,అనిల్ రెడ్డి,రమేష్,వేణుమాధవ్, షబ్బీర్ పాష,ఆరిఫ్ పాషా,ఫయాజ్ అలీ,కిరణ్,గోవర్ధన్,ఉమేష్,శేషయ్య సూరి,భాస్కర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-వినియోగదారులకు సహకరించాలి**

**-డివిజనల్ సహాయక ఇంజనీర్ సత్యనారాయణ**

**పెద్దపల్లి,జనవరి 02(నినాదం న్యూస్):** పెద్దపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ లైన్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ నిలిపివేయబడునని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఉదయం 08 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు తిలక్ నగర్,జండా చౌరస్తా,చింతల వాడ,సాగర్ రోడ్, అమర్‌నగర్,క్రిస్టియన్ కాలనీ,ప్రగతి నగర్,కొంతం వాడ,మసీద్ ఏరియా మరియు నిట్టూర్ రోడ్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని డివిజనల్ సహాయక ఇంజనీర్ ఎం. సత్యనారాయణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జనవరి-02 (నినాదం న్యూస్):** పరిపాలనలో భాగంగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహించే భూముల సర్వే పటిష్టంగా జరిగేందుకు అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ.హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖకు ఆధునిక పరికరాలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధునీకరణ,జిల్లాలో నిర్వహించే భూముల సర్వే న్యాయ నైపుణ్యం పెంపుదలకు సర్వే శాఖకు ఒక డి.జి.పి.ఎస్,6 రోవర్ లను అందించడం జరిగిందని,వీటిని వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు త్వరితగతిని అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు,డి.జి గణపతి,తహసీల్దార్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## యాసంగి పంటకు వెంటనే నీటిని విడుదల చేయాలి



**మంథని జనవరి 2 (నినాదం న్యూస్):** గుండారం రిజర్వాయర్ నుండి యాసంగి పంటకు వెంటనే నీటి విడుదల చేయాలని ఎస్సారెస్పీ ఈ ఈ కార్యాలయం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు.మంథని ప్రాంత వ్యవసాయంపై ఆధారపడి ఉంటుందని వ్యవసాయాన్ని నమ్ముకొని రైతులు యాసంగి పంటను మొదలుపెట్టారని ఎస్సారెస్పీ నుండి నీటిని విడుదల చేయకుంటే రైతులు పంట నష్టపోయే అవకాశం ఉన్నందున గుండారం రిజర్వాయర్ నుండి వెంటనే నీటిని విడుదల చేయాలని వినతి పత్రం లో తెలిపారు. యాసంగి పంట సీజన్ ప్రారంభం అయింది కాబట్టి సంబంధిత అధికారులు నీటి విడుదలపై దృష్టి సారించి వ్యవసాయంపై ఆధారపడ్డ రైతులకు నీటిని అందించాలని నీటి సమస్యపై రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆసంగి పంట చేతికి వచ్చే విధంగా మంథని ప్రాంతా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ మండల బాధ్యులు మంథని లింగయ్య వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సురేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడానికే విహారయాత్ర

**-వివేకానంద కరస్పాండెంట్ సుజాత రవీందర్**



**సుల్తానాబాద్, జనవరి 02 (నినాదం న్యూస్):** విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడానికే విహారయాత్ర నిర్వహించామని వివేకానంద అధినేత లు సుజాత రవీందర్ తెలిపారు. నూతన సంవ త్సరాన్ని పురస్కరించుకొని వివేకా నంద పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు తరలి వెళ్లారు.వివేకానంద పాఠశాల నుండి విజ్ఞాన విహార యాత్ర కొరకు వైజాగ్ అరకు అన్నవరం రాజమండ్రి వెళ్లడం జరిగింది. ఈ విహారయాత్ర పాఠశాల డైరెక్టర్ రవీందర్ ఆధ్వర్యం లో వెళ్లడం జరిగింది. ఈ విహార యాత్ర వల్ల విజ్ఞానం పురాతన ఆల యాల విశేషాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ సుజాత కాలేజ్ ఇంచార్జ్ రజిత అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికి రక్షణగా ఉన్న సైనికులు సింగరేణి, ఎన్టీపిసి కార్మికులు

- **ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**





**గోదావరిఖని జనవరి 02 (నినాదం న్యూస్):** రామగుండం ఓసిపి - 3 లో సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న కార్మిక సోదరుడు పైడిపల్లి ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంను గత పాలకులు బొందల గడ్డ చేసి నిర్వీర్యం చేసి, మన సింగరేణి వనరులు దోచుకుని మనకు రావలసిన వాటా కూడా మన ప్రాంతం కోసం ఖర్చులు చేయడానికి మనసు లేని మోదీ, కేడీ గాళ్ళు వాళ్ళు అని అన్నారు.మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో 2x800 విద్యుత్ ప్లాంట్ కోసం నిధులు కేటాయింపు చేస్తే ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆనాటి మన చేతగాని ఎమ్మెల్యే వల్ల ప్రాజెక్టు పక్క రాష్ట్రాలకు వెళ్ళిందని అన్నారు.పదవి ఉన్న లేకున్నా రామగుండం అభివృద్ధి కోసం గత 30 సంవత్సరాలుగా మీకు అండగా ఉంటున్న , అనేకసార్లు ఓటమి చవిచూసిన ఎక్కడ కూడా తగ్గకుండా మీ కోసం నేను నిలబడ్డ, అందుకు ప్రతిఫలం గా నన్ను ఆదరించి, ఆశర్వదించి తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించిన నా కార్మిక సోదరులకు హృదయ పూర్వక ధన్యవాదాలన్నారు.మీ గొంతుక కాదు , ఈ ప్రాంత అభివృద్ధి కోసం చట్ట సభల్లో వాదించి వాటిని సాధించే అవకాశం కల్పించారు మీరు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప- ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మన రామగుండం అభివృద్ధి కోసం వారి సహకారంతో అనేక ప్రాజెక్టులు తీసుకురావడం జరుగుతుంది అని తెలియజేసారు.శ్రీధర్ బాబు, బట్టి విక్రమార్క తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి 3x800 ప్రాజెక్టు అతి త్వరలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.అసెంబ్లీలో సింగరేణి, ఎన్టీపిసి కార్మికుల వేతనాల పెంపు, వారసత్వ ఉద్యోగాల గురించి ఇలా అనేక సమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రసంగించే అవకాశం నాకు రావడం చాలా సంతోషంగా ఉంది అని ఎమ్మెల్యే తెలియజేశారు.300 కోట్ల రూపాయల నిధులతో రామగుండం నియోజకవర్గంలో సీసీ రోడ్, డ్రైనేజ్, త్రాగునీరు కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

- **ప్రతి గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు**
- **ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టాలి**
- **విద్యుత్ సరఫరా సమస్యల పై సంపూర్ణ నివేదిక అందించాలి**
- **కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**





**పెద్దపల్లి,జనవరి02(నినాదం న్యూస్):** ప్రజలకు గ్రామ స్థాయిలో ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీల పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే, జాతీయ ఉపాధి హామీ పనులు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డ్,విద్యుత్ సరఫరా పనులు,గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధత వంటి పలు అంశాల పై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉపాధి హామీ పనుల్లో లేబర్ టర్న్ ఔట్ పెంచాలని,ఉపాధి కార్మికులకు కూలీల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని,కూలీల చెల్లింపులు ఎటువంటి సమస్యలు రావద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నూతనంగా నిర్మాణం అవుతున్న ఇండ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్డు ఐ.హెచ్.హెచ్.ఎల్ మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో పారిశుద్య నిర్వహణ పై మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామాలలో చెత్త ఆధికంగా ఉంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని,రోడ్ల పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకుండా పంచాయతీ కార్యదర్శులను బాధ్యులను చేయాలని,ప్రతి రోజు మల్టి పర్పస్ వర్కర్లతో రోడ్లు శుభ్రం చేయించాలని, పారిశుధ్య పనులను నిరంతరం తనిఖీ చేయాలని అన్నారు.ప్రతి రోజు గ్రామాలలో జరిగే పారిశుధ్య పనులు తనిఖీ చేస్తూ సిబ్బంది అటెండెన్స్ వేయాలని,సంక్రాంతి నాటికి పరిస్థితులు మారాలని అన్నారు. ఎంపీఓ లు అధికంగా గ్రామాలను తనిఖీ చేయాలని,సదరు తనిఖీ వివరాలతో నివేదిక అందించాలని అన్నారు.గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ పని తీరు పరిశీలన కోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో నర్సరీలలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి గ్రామంలో ఉన్న విద్యుత్,త్రాగు నీటి సమస్యల వివరాలను వచ్చే శనివారం నాటికి జిల్లా పంచాయతీ అధికారికి అందించాలని కలెక్టర్ ఎం.పి.డి.ఓ. లకు సూచించారు.జాతీయ ఉపాధి హామీ క్రింద గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లింపులు సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని,ప్రతి గ్రామంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు పోలింగ్ కు అవసరమైన పోలింగ్ కేంద్రాలు,అవసరమైన సిబ్బంది మొదలగు వివరాలను సరి చూసుకోవాలని అన్నారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడి ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని గుర్తించి పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జడ్పి సీ.ఈ.ఓ.నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఎంపీడీవోలు,ఎంపీ ఓలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం....!!



**గోదావరిఖని జనవరి 02 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 6 వ డివిజన్ గోదావరిఖని సప్తగిరి కాలనీ లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పలు అభివృద్ధి పనులకు కార్పొరేషన్ ఇంచార్జీ కమిషనర్ అండ్ అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి శంకుస్థాపన చేశారు.సప్తగిరి కాలనీలో కోటి 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు అదేవిధంగా ఒక కోటి 30 లక్షలతో ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో తీవ్రమైన వానలు వస్తే ఈ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడేవారని అన్నారు.అయితే ఈ మారు అలాంటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. డివిజన్ లో కనీస సదుపాయాలు రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, మంచినీటి వంటి అన్ని రకాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో వచ్చే సమస్యలను ఈమారు అధిగమిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పారు. అక్కడి ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలు, సలహాలతో ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కోట్లాది రూపాయల నిధులు తెప్పించి ఈ ప్రాంతాన్ని సుందరీకరణగా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

## సొంతింటి పథకం అమలుకై ప్రభుత్వానికి సిఐటియు వినతి



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 02, నినాదం న్యూస్.** ఈరోజు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ చేస్తున్న దీర్ఘకాలిక పెండింగ్ అంశాల పరిష్కారానికై చేస్తున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు తెలంగాణ సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో సొంత ఇంటి పథకం, అలవెన్సులపై ఐటీ మాఫీ,మారు పేర్లు వంటి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది, సొంతింటి పథకం అమలు వలన అటు యాజమాన్యానికి ఇటు ప్రభుత్వానికి ఎలాంటి భారం పడకుండా అమలవుతుందనే విషయాన్ని వివరించడంతో ఆయన సానుకూలత వ్యక్తం చేసి త్వరలో ఈ విషయంపై యూనియన్ తో మరొక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో యూనియన్ సీహోదరులు భూపాల్, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ మెంబెర్ మంద నరసింహారావు వివరించడం జరిగింది, దీనికి వారు సానుకూలత వ్యక్తం చేస్తూ త్వరలో పరిష్కారం కొరకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జి 2 ఏరియా కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ఆర్గనైజర్ సెక్రెటరీ సంపత్ మరియు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన గీత కార్మికులు



**పెద్దపల్లి రూరల్ జనవరి 02 నినాదం న్యూస్:** రామగుండం,ఎన్.టి.పి.సి.సోలార్ ప్లాంట్,బూడిద చెరువు కోసం నిర్మాణాలకు గీతా కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే లక్షల్లో తాటి,ఈత,వనాన్ని తొలగించారంటూ,గురువారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు గీత కార్మికులు ఆందోళనకు దిగారు. పాలకుర్తి,రానాపూర్,కన్నాల, లక్ష్మీపూర్ గ్రామాలలోని గీతా కార్మికు లందరూ కలెక్టరేట్ కార్యాలయం వరకు కాలి నడకల నిరసనగా వచ్చి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.తమకు సమాచారం ఇవ్వకుండా చెట్లను తొలగించవద్దని ఎంత చెప్పిన కూడా వినకుండా రాత్రికి రాత్రే జె.సి.పి.ల సహాయంతో లక్షల్లో తాటి,ఈత,తవణాలను తొలగించి గీతా వృత్తికి విఘాతం కలిగించారంటూ,కలెక్టర్ కార్యాలయం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తాటి,ఈత,వనాలు తొలగించడంతో తమ జీవన ఉపాధి పూర్తిగా కోల్పోయామన్నారు.జిల్లా కలెక్టర్కు, ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు.

## రైతు కూలీలను కలిసిన మనాలి ఠాకూర్



**గోదావరిఖని జనవరి 02 (నినాదం న్యూస్):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రైతు కూలీలను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.పాలకుర్తి మండలంలోని తక్కళ్లపల్లి, కొత్తపల్లి, కుక్కలగూడూర్ గ్రామాల్లోని వరి పొలంలో నాట్లు వేస్తున్న రైతులని, రైతు కూలీలని కలుస్తూ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నూతన సంవత్సరంలో వారికి ఆ దేవుని ఆశీస్సులు ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు .

## సెక్టార్-3 సింగరేణి హై స్కూల్‌లో ఉద్యోగ విరమణ



**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 02, నినాదం న్యూస్:** ఆర్జీ 2 ఏరియా సింగరేణి కాలరీస్ హై స్కూల్ , సెక్టార్-3 8వ కాలనీ లోని సోషల్ టీచర్ ఖుర్షీద్ జహాన్ బేగం ఉద్యోగ విరమణ వేడుక అట్టహాసంగా జరిగింది. డిసెంబర్ 31 వ తేదీన ఉద్యోగ విరమణ పొందిన ఖుర్షీద్ జహాన్ బేగం 37 సంవత్సరాల సుదీర్ఘ కాల అనుభవం తో సోషల్ టీచర్ గా,ఎన్విరాన్మెంటల్ కార్యక్రమాలు, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు,మహిళా సాధికార కార్యక్రమాలతో పాటు వృత్తినే దైవంగా భావించి అంకిత భావం తో ఎంతో మంది విద్యార్థులకు మార్గ దర్శకంగా నిలిచిందని ఎస్ఓ టు జిఎం ఎం.రాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డీ జి ఎం పర్సనల్ %ఽ% ఏరియా అధికార ప్రతినిధి అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు మరియు అన్ని సింగరేణి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 8వ కాలనీ ప్రైవేట్ స్కూల్ హెడ్ మాస్టర్స్, పూర్వ విద్యార్థులు, స్నేహితులు,బంధువులు,పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక


**-జాతీయ రహదారి డ్రైనేజ్ కటింగ్ పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**మంథని జనవరి 2( నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ భవన నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళ వారం మంథని పట్టణంలో పర్యటించి పురపాలక కార్యాలయానికి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఓల్డ్ ఎస్సీ హాస్టల్ ను అందుబాటులో ఉన్న 26 గుంటల స్థలాన్ని ఆయన పరిశీలించి పురపా లక భవన నిర్మాణానికి అనువైన చోటు ఎంపిక చేయాలని, త్వరలోనే ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి చే పురపాలక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి డ్రైనేజ్ కటింగ్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణం పనులపై సమీక్షిస్తూ సంక్రాంతి లోపు డ్రైనేజ్ కటింగ్ పనులు పూర్తి చేయాలని, డ్రైనేజ్ కటింగ్ లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని, సంక్రాంతి లోపు సంబంధిత భూములను సేకరించి హైవే అథారిటీకి అప్పగిం చాలని అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు బోధించిన కలెక్టర్



**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రాన్ని బోధించారు. పిల్లలతో మమేకమై వారిని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. సిలబస్ గురించిన ప్రశ్నలు వేస్తూ జవాబులు రాబట్టారు. 8వ తరగతి విద్యార్థులను సైన్స్ గురించిన ప్రశ్నలను అడిగారు. విద్యార్థులు సరైన జవాబులు ఇవ్వడంతో ఉపాధ్యాయుల బోధన పట్ల సంతృప్తి చెందారు. నల్ల గొండ ప్రభుత్వ పాఠశాలలో బోధన బాగుందని ఉపాధ్యాయులను అభినం దించారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులను ఒప్పించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, కిచెన్ గార్డెన్ పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారావు పాల్గొన్నారు.

## సీఎం సహా పలువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన కవ్వంపల్లి



**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం హైదరాబాద్‌లో బిజీబిజీ గా గడిపారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామాత్యులు ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు ని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే వెంట యువజ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి కూడా ఉన్నారు.

## సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయి

**నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**




**భూపాలపల్లి, జనవరి 02 (నినాదం న్యూస్):** సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలో నూతన ప్రాథమిక సహకార సంఘాల ఏర్పాటుపై సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో సహకార సంఘాల అధ్యక్షులు, సిఈవోలు, బ్యాంకర్లతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన సహకార సంఘాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందరు రైతులకు సహకార సంఘాల సేవలు అందాలనే ప్రభుత్వ మార్గదర్శకాల పారామీటర్ల మేరకు సలహాలు, సూచనలు స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపను న్నట్లు తెలిపారు. రైతులకు అందుబాటులో సహకార సంఘాలు ఉండాలన్న ఆదేశాల మేరకు సహకార సంఘాల ఆర్థిక పరిస్థితులు, రైతుల నమోదు ప్రామాణికంగా తీసుకోవాలని సహకార సంఘాలు అధ్యక్షులు సూచించారు. వ్యవసాయాభివృద్ధి మరియు ఉత్పత్తి పెంపొందించే దిశగా పటిష్టమైన ప్రణాళికను అమలు పరచడం లక్ష్యంగా నూతన సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక సూచనలు, సిఫార్సులు ఇచ్చారని, వాటిని విశ్లేషించి తగిన చర్యలు తీసుకునే విషయమై సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సహకార అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎల్డిఎం తిరుపతి, నాబార్డు ఎజిఎం రవికుమార్, సహకార సంఘాల అధ్యక్షులు, సీఈఓ లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

**హైవే భూ నిర్వాసితులకు ఆర్బిట్రేషన్ ద్వారా నష్టపరిహారం చెల్లింపు...**

మంచిర్యాల నుండి వరంగల్ వరకు వయా భూపాలపల్లి మీదుగా నిర్మించనున్న జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగిలాల్, భూ సేకరణ విభాగం పర్యవేక్షకులు, మురళీధర్, మొగుల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ ద్వారా రైతుల అభీష్టం. మేరకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్బిట్రేషన్ ద్వారా సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపుకు జాతీయ రహదారుల శాఖ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, ఆర్డిఓ ద్వారా చెల్లింపు చేయనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలున్న రైతులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. ఇతర గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి పరిహారపు ధర నిర్ణయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## అనుమతులు రద్దయేంత వరకు ఉద్యమం ఆగదు

- రిలే నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు
- పోలీసులకు, ఉద్యమకారుల మధ్య తోపులాట
- ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



**కోదాడ/మోతే, జనవరి (నినాదం న్యూస్):** మోతె మండలం రావిపాడు గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని గత 20 రోజులుగా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు వివిధ దశలుగా పోరాటాలు చేస్తూ రోజు రోజుకి ఉద్యమం ఉదృతం అవుతున్నా ఎటువంటి ఫలితం లేకపోవడంతో పోరాట కమిటీ నాయకులు గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీంతో ఆ కంపెనీ నిర్మాణ ప్రాంగణం మొత్తం వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మునగాల సిఐ నేతృత్వంలో మోతె ఎస్సై, సిబ్బంది శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. రిలే నిరాహార దీక్ష చేస్తున్న నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకొన్నారు. దీంతో నాయకులు ఆగ్రహానికి గురై రిలే నిరాహార దీక్షను భగ్నం చేసి అక్రమ అరెస్ట్ చేయడం సరికాదని పోలీసుల తీరుపై మండిపడ్డారు. శాంతియుతంగా ప్లకార్డులతో కంపెనీ ద్వారా జరిగే నష్టాలను ప్రజలకు వివరించడం నేరమా అంటూ కంపెనీ నిర్మాణాన్ని ఆపేంత వరకు ఈ పోరాటం ఆగదని నినదించారు. అరెస్టు చేసిన వారిని సొంత పూచికతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీజిల్లా నాయకులుమట్టిపల్లి సైదులు, పేర్ల నాగయ్య, కొనుకుంట్ల సైదులు, నల్లెద మాధవరెడ్డి, నారబోయిన వెంకట్ యాదవ్, ఆవుల నాగరాజు యాదవ్, కునుకుంట్ల సైదులు, కాకి సురేందర్ రెడ్డి, కాంపాటి దిలీప్, కాకి నారాయణ రెడ్డి, పానగంటి మల్లారెడ్డి, పందిళ్ళ పల్లి మల్లారావు, కాకి పాపిరెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పో డపంగి ముత్తయ్య, బాల గాని మదర్ గౌడ్, సోమ గాని మల్లయ్య, వెలుగు మధు చేగువేరా, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్ వెన్నెల, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు : పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్, జనవరి 2(నినాదం న్యూస్):** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతా పరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.



## బాలయ్య కొత్త పాట రిలీజ్




సింహా సినిమాలో దబిడి దిబిడే అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పే డైలాగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడిదే డైలాగ్‌ను పాటగా మార్చేసి ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్‌ను ఇవాళ సాయంత్రం 5:16 గంటలకు లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియ జేస్తూ సాంగ్ లుక్ విడుదల చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా స్టైలిష్ మాస్ డ్యాన్స్ ఉండబోతున్నట్టు లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4నలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుగనున్న విషయం తెలిసిందే.

నినాదం సినిమా


## అడ్వెంచర్‌కు అంతా సిద్ధం

రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటించబోతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో ఆసక్తినెలకొని ఉంది. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే కావడం, ఆయన దర్శకత్వంలో మహేష్‌బాబు తొలిసారి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ హైప్ క్రియేట్ చేస్తున్నది. ఈ సినిమా ఎప్పుడు లాంచ్ అవుతుందోనని అభిమానులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. జనవరిలో పట్టాలెక్కనుందని గతంలోనే వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమాను మొదలుపెడతారని తెలిసింది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో వినిపిస్తున్నది. సాధారణంగా ప్రతీ సినిమా ప్రారంభానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించడం రాజమౌళి ఆనవాయితీ. మరీ ఈ సినిమా విషయంలో ఆయన అదే పద్ధతి ఫాలో అవుతారో లేదో వేచిచూడాల్సిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయి. కీరవాణి సంగీతాన్నందించనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మించనున్నారు.




## త్రిబాణధారి బార్బరిక్‌తో ప్రేక్షకుల ముందుకు సత్యరాజ్

టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిధాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో వశిష్ఠ ఎన్ సింహా, సంచి రాయ్, సత్యం రాజేశ్, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్ట రాజేంద్ర, ఉదయ భాను ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## ధనుష్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ విడుదల



గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.


## ఆ ఘటనలో అల్లు అర్జున్‌ది తప్పు లేదు : బోనీకపూర్






పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై బాలీవుడ్ ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ తాజాగా స్పందించారు. తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పేమీ లేదన్నారు. మహిళా అభిమాని మృతికి అల్లు అర్జున్‌ని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. ఈ ఘటనలో బన్నిని నిందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. జనాలు ఎక్కువగా రావడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని అన్నారు. 'సౌత్ ఇండియాలో హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. తమిళ్, తెలుగు స్టార్ హీరోల సినిమాలు విడుదల సమయంలో థియేటర్ల వద్ద వేలాది మంది బారులు తీరడం నేను స్వయంగా చూశాను. నేను నిర్మించిన అజిత్ సినిమాని చూసేందుకు అర్ధరాత్రి 1 గంటకు థియేటర్‌కు వెళ్లా. అప్పుడు థియేటర్ వెలుపల 20 వేల నుంచి 25 వేల మంది అభిమానులు ఉన్నారు. అంతమందిని చూసి నేను ఒక్కసారిగా షాక్ అయ్యాను. ఇక సినిమా షో ముగించుకుని 3:30 నుంచి 4 గంటల మధ్య బయటకు వచ్చా. అప్పుడు కూడా చాలా మంది థియేటర్ బయట ఉన్నారు. రజినీకాంత్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి అగ్ర నటుల చిత్రాల విడుదల సమయంలో ఇలానే జరుగుతుంది. ఆయా స్టార్స్ సినిమాల రిలీజ్‌లకు పెద్ద ఎత్తున అభిమానులు తరలి వస్తారు. అలా జనాలు పరిమితికి మించి రావడం వల్లే సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇందులో అల్లు అర్జున్ తప్పేమీ లేదు.

## పెళ్లి చేసుకున్న బుట్ట బొమ్మ సింగర్



బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయెన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకోచ్చాడు. అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741